Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 270 | హైదరాబాద్ | శుక్రవారం 14 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ప్రభుత్వ భూముల వేలమే మీ పనా?

### ముఖ్యమంత్రివా? లేక రియల్ ఎస్టేట్ ఏజెంటువా?

- రాయదుర్గ్‌లో హెరిటేజ్ భూములు అమ్మే కుట్రలు
- నాడు ఎన్విరాన్మెంట్ భూములు.. నేడు హెరిటేజ్ భూములా?
- సీఎం రేవంత్‌కి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ

‘రేవంత్‌రెడ్డి నువ్వు ముఖ్య మంత్రివా లేక రియల్ ఎస్టేట్ ఏజెంటు వా’ అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా?.. నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన ‘నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలంవేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నవు’ అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

- 2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల వేడి

### అప్పుడే రంగంలోకి పార్టీలు.. యువతకు ప్రాధాన్యం

### అన్ని పార్టీల్లో సందడి.. ఓటర్ల నమోదుపై దృష్టి

ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాగులు కుంది. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనుం డగా ఇప్పుడే పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో యువతకు పెద్ద పీట వేయా లని పార్టీలు భావిస్తున్నాయి. సాధారణంగా ఎన్నికల సమయానికి కొన్ని నెలల ముందు హడావుడి కనిపించడం సహజం, కానీ ఈ సారి ఏకంగా ముందే ప్రధాన రాజకీయ పార్టీల తరపున యువ నాయకులు, కొత్తతరం ఆశావాహులు క్షేత్రస్థాయిలో పా వులు కదుపుతున్నారు. ముఖ్యంగా గ్రాడ్యుయేట్ స్థానాల్లో విద్యావంతులు, యువత ఓట ర్లుగా ఉండటంతో సాంప్రదాయ రాజకీయ సీనియర్ల కంటే ఫైర్ బ్రాండ్ నాయకత్వం, విద్యాధికులైన యువ నేతల వైపే పార్టీలు, ఓటర్లు మొగ్గు చూపే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాబోయే కాలంలో అత్యంత ప్రాధాన్యత సంతరించు కున్నాయి. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూ బ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి ప్రస్తుతం బీఆర్ఎస్ నేత సురభి వాణీదేవి ప్రాతిపదికన ఉన్న ఈ సీటు గడువు 2027 మార్చితో ముగుస్తుంది. రాజధాని నగరం, ఐటీ కారిడార్ విస్తరించి ఉన్న ప్రాంతం కావడంతో ఇక్కడ గెలుపు పార్టీల ప్రతిష్టకు ప్రతీకగా మారింది. వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గతంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి విజ యం సాధించారు. కానీ ఆయన ఎమ్మెల్యేగా రాజీనామా చేశారు. ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిదగా తీన్మార్ మల్లన్న విజయం సాధించారు. ఆయన ను కాంగ్రెస్ సస్పెండ్ చేసింది.

#### పార్టీల పోటా పోటీ

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఎన్నికలు ఓ రకంగా పనితీరుకు పరీక్షగా మారనున్నాయి. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, గ్రూప్స్ నియామకాలపై విద్యావంతుల్లో ఉన్న అభిప్రాయాన్ని తమకు

- మిగతా 2వ పేజీలో

# ప్రజలపై చేతబడులా?

## అవి తిరగబడితే ఫామ్‌హౌస్‌ల్లో అష్టదిగ్బంధనమే

- ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్
- పదేళ్ల అధికారంలో ఉన్నవారు ప్రభుత్వం, ప్రజలపై అఘోరా పూజలు చేయించడం దుర్మార్గం
- రాష్ట్రంలో కరువొచ్చి జనాలు అల్లాడిపోవాలని, ప్రభుత్వం బద్నాం కావాలని చేతబడులు చేశారు
- ఎంత ఘోరమైన పూజలు చేసినా దేవుడు, అదృష్టం మా వైపే..
- మా సంకల్పం మంచిది కాబట్టే ఎల్‌నినో సమయంలోనూ వర్షాలు
- అత్యంత విలువైన స్థలంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు



హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రజాతీర్పు)

‘పదేళ్లు అధికారంలో ఉన్న వారు, పాతికేళ్లు తెలంగాణలో రాజకీయం చేసినవారు ప్రభుత్వం, ప్రజలపై పొరుగు రాష్ట్రాలకు వెళ్లి చేతబడులు, అఘోరా పూజలు చేయించడం అత్యంత దుర్మార్గం. బుద్ధి సరిగ్గా లేకపోతే ఆ క్షుద్ర పూజలే తిరగబడతాయి. అదే గనుక జరిగితే మిమ్మల్ని ఫామ్‌హౌస్‌ల నుంచి బయటికి రాకుండా అష్ట దిగ్బంధనం చేస్తాయి..’ అని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు.

గురువారం కూకట్‌పల్లిలో తొలి ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ‘ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం ఎండిపోవాలని, కరువు వచ్చి జనాలు అల్లాడిపోవాలని, ప్రభుత్వం బద్నాం కావాలని ప్రతిపక్ష నాయకులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి అఘోరా పూజలు, చేతబడులు చేశారు. ఎంత ఘోరమైన పూజలు చేసినా దేవుడు, అదృష్టం మా వైపే ఉన్నాయి. మా సంకల్పం మంచిది కాబట్టే ఎల్ నినో సమయంలోనూ వర్షాలు కురిసి ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్‌లు నిండాయి. హైదరాబాద్‌కు తాగునీటి ఎద్దడి లేకుండా పోయింది. చిత్తశుద్ధి, మంచి ఆలోచన ఉన్న మా ప్రభుత్వాన్ని ప్రజల ఆశీస్సులు, దేవుడి దయ ఎల్లప్పుడూ కాపాడతాయి..’

- మిగతా 2వ పేజీలో



## వాయిదాల సమావేశాలు ముగిశాయి!

### ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- నిరవధికంగా వాయిదా పడిన ఉభయ సభలు
- ఈసారి రాజ్యసభ, లోక్‌సభల్లో భారీగా పడిపోయిన ఉత్పాదకత
- దిగువ సభలో 19%, ఎగువ సభలో 39%
- నీట్ పేపర్ లీక్, అయోధ్య రామాలయ విరాళాల చోరీపై విపక్షాల నిరసనలు
- చర్చ లేకుండానే బిల్లులకు ఆమోదం.. మొత్తం 12 బిల్లులు పాస్
- పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగానే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



## ఇక ‘స్మార్ట్’గా రేషన్ కార్డు

### ప్రత్యేక భద్రతా ఫీచర్లు .. క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ ధ్రువీకరణ

రేపు సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా అందజేత

- 2లో




## 70 లక్షల ఓట్లు తొలగించే కుట్ర

### ఆ కుతంత్రాలను విజయవంతం కానీయబోం

### కాంగ్రెస్ ఉన్నంత కాలం సెక్యులర్ శక్తులు ఉంటాయి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రజాతీర్పు)

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 70 లక్షల మంది ఓటు హక్కు తొలగించేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, వారి కుతంత్రాలను విజయవంతం కానీయబోమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు ఓటు హక్కు కోల్పోతే అన్నీ కోల్పోతారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ఉన్నంత కాలం సెక్యులర్ శక్తులు బతికే ఉంటాయని, వారి కోసం పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని.. నైపుణ్యంతో తలరాత మార్చుకోవాలని మైనార్టీ యువత, విద్యార్థులకు సూచించారు. హిందూ, ముస్లింలు ఇద్దరూ రెండు కళ్లలాంటి వారని, హిందువులకు లభించే ప్రయోజనాలు.. ముస్లింలకూ లభించాలన్నదే లక్ష్యమని వెల్లడించారు. గురువారమిక్కడ

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రాల హక్కులకు ఢోకా ఉండదు!

### తాజా బిల్లు మేజర్ మినరల్స్‌కే పరిమితం

- ‘ఈ--ఆక్షన్’తో గనుల కేటాయింపుల్లో పారదర్శకత
- బొగ్గు, గనుల ద్వారా మరింత ఆదాయం
- కేంద్రం వాటాను తగ్గించి, రాష్ట్రాల రెవెన్యూ పెంచాం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రజాతీర్పు)



పార్లమెంటులో తాజాగా ఆమో దం పొందిన బిల్లు మేజర్ మినరల్స్‌కు (ప్రధాన ఖనిజాలు) మాత్రమే సంబంధించినదని, రాష్ట్రాల పరిధిలోని మైనర్ మినరల్స్ విషయంలో ఎలాంటి మార్పు లు చేయలేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

- మిగతా 2వ పేజీలో



## అమెరికా+ఇరాన్‌కు పాక్ మధ్యవర్తి

### కీలక దౌత్యపాత్రను కోల్పోయిన భారత్

- ప్రధాని మోదీ ‘ఆలింగన’ విదేశీ విధానం
- కాంగ్రెస్ నేతను హగ్‌చేసుకుని ఎగతాళి
- మోదీ టార్గెట్‌గా రాహుల్ తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోదీ టార్గెట్‌గా తీవ్ర విమర్శలు చేశారు. ఇరాన్ యు ద్ధం విషయంలో పాకిస్తాన్ మధ్యవర్తిగా వ్యవహరిస్తుంటే, భారత్ మాత్రం పక్కన నిలబడి చూస్తోందని ఆరోపించారు. ఇరాన్, అమెరికా భారత్‌కు మిత్ర దేశాలే అని, ఈ సంబంధాలను ఉపయోగించుకుని యుద్ధం ముగింపులో కీలకపాత్ర

- మిగతా 2వ పేజీలో

# ప్రజలపై చేతబడులా?

● కొనుక్కున్న భూమి 22ఏ జాబితాలో ఉన్నా అంగుళం కూడా పోదన్న సీఎం

అని సీఎం అన్నారు. 'గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలను ఊరించి, నగరం నుంచి 4050 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొల్లూరు, మేడ్చల్ లాంటి ప్రాంతాల్లో కట్టి ఇబ్బందులకు గురిచేసింది. నగరంలో పనిచేసుకునే పేదలు అర్ధరాత్రి వేళ అంత దూరం వెళ్లి ఎలా జీవిస్తారు? అందుకే కూకట్‌పల్లిలో రూ.వందల కోట్ల విలువైన 11 ఎకరాల స్థలాన్ని కేటాయించి, పేదలు నివసించే ప్రాంతంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఐటీ కంపెనీల నడుమ, శిల్పారామం పక్కన రూ.1,000 కోట్ల విలువైన 3.5 ఎకరాల స్థలాన్ని 'ఇందిరమ్మ మహిళా శక్తి' స్టాళ్లకు కేటాయించి, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను, పిండి వంటలను విక్రయించుకునేలా అమెజాన్ లాంటి ఈకామర్స్ సంస్థలతో సైతం అనుసంధానం చేశాం. పేదల కోసం నిర్మించే ఇళ్లకు సంబంధించి స్థలాన్ని పూర్తి ఉచితంగా ఇస్తున్నాం. పేదల ఇళ్లకయ్యే రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా రద్దు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, కంటోన్మెంట్, ఎల్బీనగర్, ఉప్పల్ లాంటి ప్రాంతాల్లో ఇతర జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి పనిచేస్తున్న పేదలకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం..' అని రేవంత్ చెప్పారు. 'నిషేధిత జాబితా (22 ఏ)ల్లో ఉన్న భూములకు సంబంధించి హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. 22 ఏలో చేరిన భూముల సర్వే నంబర్లకు బై నంబర్లు ఇచ్చి హక్కుదారుల సమస్యలను పరిష్కరిస్తాం. కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలం అంగుళం కూడా ఎక్కడికీ పోదు. కోర్టు కేసులున్న స్థలాల వరకు పక్కనపెట్టి మిగతా వాటికి బై నంబర్లు ఇచ్చి సమస్య పరిష్కరిస్తాం. భూములు, కట్టుకున్న ఇళ్లు 100% రిజిస్ట్రేషన్ అయ్యేలా చేస్తాం. సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేసే సంఘాలను, వ్యక్తులను నమ్మొద్దు..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

'గత పాలకులు మాపై రూ.8.11 లక్షల కోట్ల భారీ అప్పుల భారం మోపారు. నడుము వంగిపోయే అప్పుల భారం ఉన్నప్పటికీ, రూపాయి రూపాయి కూడబెట్టి ప్రజా సంక్షేమాన్ని నడిపిస్తున్నాం. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే కోళ్లకు, బర్రెలకు వేసే పరిస్థితి ఉండేది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.25 కోట్ల మంది ప్రజలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నాం. 55 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నాం..' అని సీఎం తెలిపారు.

### కూకట్‌పల్లి రుణం తీర్చుకుంటా..

'మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గం నా రాజకీయ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించింది. నాడు నిధులు మంజూరు చేసే అధికారం లేకపోయినా బస్తీల్లో ప్రజలు నా వెన్నంటి నిలిచారు. ఆ రుణాన్ని తీర్చుకునే అవకాశం ఇప్పుడు ముఖ్యమంత్రిగా వచ్చింది. కూకట్‌పల్లి అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు ఆదేశాలు ఇచ్చా. నియోజకవర్గంలో రోడ్లు, ఫ్లైఓవర్లు, చెరువుల పునరుద్ధరణ, పాఠశాలలు, కళాశాలల నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

'ఇందిరమ్మ టవర్స్ నుంచి వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆనాటి ప్రభుత్వం కమీషన్లు రావనే కారణంతో పేదలకు ఇళ్ళు కట్టలేదని, కమీషన్లు వచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. దీనికి భిన్నంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం.. ఎకరా రూ.200 కోట్ల వరకు ఉన్నప్పటికీ హైదరాబాద్ మహానగరంలో పెద్ద పెద్ద టవర్స్ పక్కనే పేదలకు కూడా ఇళ్లు నిర్మించాలని నిర్ణయించి ఆచరణలోకి తెచ్చిందని తెలిపారు. తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి సంకల్పించామని దీనికి సంబంధించి ఇప్పటివరకు 51 వేల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అందరి సమక్షంలో ఎటువంటి లాలూచీలు లేకుండా, మంత్రుల సిఫారసులు సైతం లేకుండా అందరి ముందు లక్కీ డిప్ తీసి ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. లబ్ధిదారులకు ముందే ఇళ్ల వివరాలను అందిస్తాం కాబట్టి వారు దగ్గరుండి కాంట్రాక్టర్‌తో నాణ్యంగా తమ ఇళ్ళను కట్టించుకోవచ్చునని సూచించారు.

### మూడింతల ఇళ్లు నిర్మించకుంటే మళ్లీ పోటీ చేయను

గత ప్రభుత్వం పదేళ్లలో నిర్మించిన ఇళ్ల కంటే మరో రెండున్నరేళ్లలో మూడింతలు ఎక్కువగా ఇళ్లు నిర్మిస్తామని, ఒకవేళ అది చేయకపోతే తాను మరోసారి శాసనసభకు పోటీ చేయనని పొంగులేటి ప్రకటించారు. రెండున్నరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాంతంలో కొన్ని భూములు నిషేధిత జాబితాలో ఉన్నట్లు శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చారని, అవి ప్రభుత్వ భూములు కాకపోతే రెండు రోజుల్లోనే ఆ భూములపై నిషేధం తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 70 లక్షల ఓట్లు తొలగించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

కుమురం భీం ఆదివాసి భవన్‌లో మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గ్రూప్-1, 2, 3, 4 ప్రభుత్వ ఉద్యోగాలు, గురుకులాల్లో ప్రతిభ చూపిన అభ్యర్థులతో కూడిన మైనార్టీల ప్రతిభా సదస్సులో ఆయన మాట్లాడారు. "సర్ పేరిట దేశభక్తుల ఓట్లు తొలగించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. బెంగాల్, బిహార్‌లలో అలాగే చేశారు. దీదీ వదిలిపెట్టారేమో కానీ ఇక్కడ ఎవరూ చూస్తూ ఊరుకోరు. సీబీఐ, ఈడీ, ఇలా ఎన్ని ఏజెన్సీలతో కలిసి వచ్చినా తెలంగాణలో గెలవలేరు. ఎవరి మనసులో ప్రేమ ఉందో... విషం ఉందో... ఇక్కడి ప్రజలు గుర్తించి ఓటు వేస్తారు. రాష్ట్రంలో 2028 లేదా 2029లో ఎన్నికలు వచ్చినపుడు ఓటు వేయాలంటే ఇప్పుడు ఓటు ఉండాలి. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే ఎక్కువ ఓట్లు పోతున్నాయి. చదువుకున్నవారంతా బస్తీలు, కాలనీల్లోని ఇళ్లకు వెళ్లి.. ఓటు ఉందో.. తీసేసారో తెలుసుకోవాలి. ఓటరు జాబితాలో ఎండీ అని ఉండి.. పత్రాల్లో మహ్మద్ అని ఉంటే కంప్యూటర్ తప్పుగా అర్థం చేసుకోవడంతో ఓటు తొలగిపోతోంది. చదువుకున్న యువత పది రోజుల పాటు బూత్ స్థాయి ఏజెంట్లుగా తయారై... గుజరాత్ నుంచి వచ్చేవారిని అడ్డుకుని రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత తీసుకోవాలి. రాష్ట్రంలో మైనార్టీల పరిస్థితి చూసి 4 శాతం రిజర్వేషన్లును సోనియాగాంధీ ఇచ్చారు. మైనార్టీలకు ఇచ్చే అవసరం లేదంటూ కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడినా, రాజకీయ ప్రయత్నాలు చేసినా సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ చాలా కష్టపడి అడ్డుకున్నారు. మోదీ, అమిత్‌షా కలిసి పనిచేసినా విజయవంతం కాలేదు. తెలంగాణకు వచ్చిన అమిత్‌షా మైనార్టీలకు రిజర్వేషన్లు తొలగిస్తామని అంటే... ధైర్యం ఉంటే గుజరాత్‌లో తొలగించి చూపించాలని సవాల్ విసిరాం" అని సీఎం రేవంత్ అన్నారు. సమాజంలో యువత గౌరవం పొందాలంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని...వారికి ప్రైవేటు ఉద్యోగాలు వచ్చేలా అయినా ప్రభుత్వం కృషి చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. "గత ప్రభుత్వం ఇలాంటి ప్రయత్నం చేయలేదు. ఒకసారి చేసినా జిరాక్స్ కేంద్రాల్లో ప్రశ్నపత్రాలను పల్లీ.. బఠానీల్లా అమ్మారు. వారు చేసిన ప్రయత్నం.. ఆ ప్రశ్నపత్రాలు కొనగలిగినవారి కోసమే. టీజీపీఎస్సీలో సభ్యులుగా ఆర్ఎంపీలను, చిన్న వ్యక్తులను నియమిస్తే... మేం అధికారంలో రాగానే అందరినీ వెనక్కు పంపించి, యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేసి రిటైర్డ్ డీజీపీ మహేందర్‌రెడ్డిని నియమించాం. మైనార్టీ వ్యక్తిని సభ్యుడిగా చేశాం. గ్రూప్-1పై ఆరోపణలు చేసి కేటీఆర్ నుంచి అందరూ హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారు. కష్టపడిన మీరంతా మా పిల్లలు అనుకుని న్యాయవాదుల్ని పెట్టి వాదించి గెలిచి ఉద్యోగాలు కల్పించాం. గ్రూప్-1లో డీఎస్పీగా అర్హత సాధించిన ఆల్మాస్ ఫాతిమా, డిప్యూటీ కలెక్టర్‌గా అర్హత సాధించిన మహమ్మద్ విలయత్‌కు ప్రొఫిషియన్సీ అవార్డు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చదువుతోనే తలరాత మారుతుంది. నర్సరీ నుంచి 12 వరకు చదువు.. ఆతరువాత నైపుణ్యం కావాలి. పాత పద్ధతిలో ఇంజినీరింగ్, డాక్టర్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు వస్తాయో రావో చెప్పలేను. కానీ స్కిల్ ఉంటే నెలకు రూ.2 లక్షలు వస్తాయి. ప్రతిభతో విజయం సాధించిన మైనార్టీలను చూస్తే సంతోషంగా ఉంది. నేను పడిన కష్టానికి ఇక్కడ ఫలితం కనిపిస్తోంది.

# ఇక 'స్మార్ట్'గా రేషన్ కార్డు




హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రజాతీర్పు)

ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్ధిదారుల గుర్తింపును మరింత పటిష్టం చేయడంతోపాటు నకిలీ రేషన్ కార్డులకు అడ్డుకట్ట వేసేలా తెలంగాణ ప్రభుత్వం కొత్త ఫుడ్ సెక్యూరిటీ కార్డు (స్మార్ట్ రేషన్‌కార్డు)లో పలు భద్రతా ఫీచర్లను పొందుపరిచింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త స్మార్ట్ రేషన్‌కార్డులను అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్డులో కనిపించే భద్రతా అంశాలతోపాటు సాధారణంగా గుర్తించలేని రహస్య భద్రతా గుర్తులు, స్పర్శ ద్వారా గుర్తించే సాంకేతికత, డిజిటల్ ధ్రువీకరణ వంటి పద్ధతులను కార్డులో వినియోగించారు. కార్డుపై తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో కూడిన హోలోగ్రామ్‌ను ముద్రించారు. అలాగే జారీ చేసే అధికారి అయిన పౌరసరఫరాల కమిషనర్ అధికారిక సంతకాన్ని కూడా కార్డులో పొందుపరిచారు. దీంతో కార్డు ప్రామాణికతను నిర్ధారించడం, నకిలీ కార్డుల తయారీని అడ్డుకోవడం, ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్ధిదారుల గుర్తింపును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ'అనే పదాలను ఉబ్బెత్తుగా ముద్రించారు. చేతితో తడిమినప్పుడు ఈ అక్షరాలు స్పష్టంగా తెలుస్తాయి. అలాగే కార్డులో మైక్రో ప్రింటెడ్ టెక్స-ట్‌ను కూడా ఉపయోగించారు. అతి చిన్న పరిమాణంలో ఉండే ఈ అక్షరాలు సాధారణంగా కంటికి స్పష్టంగా కనిపించవు. పెద్దదిగా పరిశీలించినప్పుడు మాత్రమే చదవగలిగేలా ఉంటాయి. సాధారణ ప్రింటర్లతో నకిలీ చేయడం కష్టంగా ఉండటంతో ఇది యాంటీకాపీ భద్రతా అంశంగా పనిచేస్తుంది.'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ', 'ఒరిజినల్'వంటి అక్షరాలతో ద్వంద్వ రహస్య చిత్రాలను పొందుపరిచారు. నిర్దిష్ట కోణంలో చూసినప్పుడు లేదా పెద్దదిగా పరిశీలించినప్పుడు మాత్రమే ఇవి కనిపిస్తాయి. కార్డు అసలైనదో కాదో నిర్ధారించేందుకు నిపుణులకు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. అలాగే తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో వాటర్‌మార్క్‌ను కార్డులో పొందుపరిచారు. కార్డును వెలుతురుకు ఎదురుగా ఉంచినప్పుడు ఈ గుర్తు కనిపిస్తుంది. ప్రభుత్వ పత్రాల్లో సాధారణంగా ఉపయోగించే బలమైన ధ్రువీకరణ భద్రతా విధానాల్లో ఇది ఒకటి. అలాగే సాధారణ వెలుతురులో కనిపించని తెలంగాణ ప్రభుత్వ చిహ్నాన్ని అతినీలలోహిత (యూవీ) కాంతిలో కనిపించేలా ప్రత్యేక సిరాతో ముద్రించారు. యూవీ కాంతి కింద ఈ గుర్తు వెలుగుతుంది. దీంతో రహస్యంగా కార్డును తనిఖీ చేయడంతోపాటు యంత్రాల ద్వారా కూడా వేగంగా ధ్రువీకరించవచ్చు. ఫుడ్ సెక్యూరిటీ కార్డులో లబ్ధిదారుల వివరాలను భద్రంగా ధ్రువీకరించేలా ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. అదీకృత సాఫ్ట్‌వేర్ లేదా స్కానింగ్ వ్యవస్థల ద్వారా మాత్రమే ఇందులోని సమాచారాన్ని ధ్రువీకరించేలా రూపొందించారు.

# వాయిదాల సమావేశాలు ముగిశాయి!

న్యూఢిల్లీ, ఆగస్టు 13 (ప్రజాతీర్పు)

నీట్ పేపర్ లీక్, అయోధ్య రామాలయ విరాళాల చోరీపై నిరసనలు, నినాదాలు, అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు, సవాళ్లతో దద్దరిల్లిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఉభయ సభలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈసారి వర్షాకాల సమావేశాలు దాదాపు నిష్ఫలంగా మిగిలిపోయాయి. రాజ్యసభ, లోక్‌సభల్లో ఉత్పాదకత కనిష్ట స్థాయికి పడిపోయింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లులను నిమిషాల వ్యవధిలోనే ఆమోదించడం గమనార్హం. నిత్యం పార్లమెంట్‌లో ప్రతిష్టంభన నెలకొనడం, సభలు పదేపదే వాయిదా పడడం పరిపాటిగా మారింది. ఇందుకు ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని అధికార పక్షం తేల్చిచెప్పింది. అధికార పక్ష వైఖరి వల్లే వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయని ప్రతిపక్ష ఎంపీలు మండిపడ్డారు. ప్రధానమంత్రి గానీ, హోంమంత్రి గానీ ఒక్కసారి కూడా సభా కార్యకలాపాలకు హాజరుకాకపోవడం 'అపూర్వం' అని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ 25 రోజులపాటు సమావేశం కాగా, లోక్‌సభ 19 శాతం పనితీరును నమోదు చేసింది. రాజ్యసభలో అది 39 శాతంగా నమోదైంది. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో 12, రాజ్యసభలో 12 బిల్లులు ఆమోదం పొందాయి. అయితే, కేవలం 'పబ్లిక్ ఎగ్జామినేషన్(అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు2026'పై మాత్రమే ఉభయ సభల్లోనూ చర్చలు జరిగాయి. ఇతర బిల్లులు పెద్దగా చర్చకు నోచుకోలేదు. పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన నిరసనలపై పోలీసుల దమనకాండ, అయోధ్య రామమందిర విరాళాల అపహరణపై ఉభయ సభల్లో తీవ్రస్థాయిలో రగడ జరిగింది. విద్యార్థులపై పోలీసుల దాడి పట్ల ప్రభుత్వం సమాధానం చెప్పాలని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు నిలదీశాయి. ప్రతిపక్షాల నినాదాలు, వాదోపవాదాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉభయ సభల కార్యకలాపాలకు ప్రతిరోజూ అంతరాయం కలిగింది. పార్లమెంట్ భవనం ప్రధాన ద్వారం వద్ద ప్రతిపక్షాలు నిత్యం నిరసన వ్యక్తంచేశాయి. అదే ప్రదేశంలో అధికార ఎన్డీఏ ఎంపీలు కూడా నిరసనకు దిగారు. కనీసం రెండు సందర్భాల్లో ఇరు వర్గాలు ముఖాముఖి తలపడ్డాయి. నీట్ పేపర్ లీక్ విషయంలో విద్యార్థుల నుంచి ఒత్తిడి పెరగడంతో.. పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. లోక్‌సభ నిరవధిక వాయిదా పడిన తర్వాత స్పీకర్ ఓం బిర్లా ఏర్పాటు చేసిన సాంప్రదాయ తేనీటి విందును కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు బహిష్కరించాయి. ఈ కార్యక్రమానికి విపక్షాల నుంచి డీఎంకే నాయకురాలు కనిమొళి హాజరయ్యారు. స్పీకర్ చాంబర్‌లో జరిగిన తేనీటి విందులో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర సీనియర్ నాయకులు, మంత్రులు పాల్గొన్నారు. రాజ్యసభలో చైర్మన్ ఏర్పాటు చేసిన తేనీటి విందులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత సోనియా గాంధీతో సహా ప్రతిపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈసారి కీలక బిల్లులపై విస్తృత చర్చలు జరగకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తిగా ఉన్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాల వైఖరిలో మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాజ్యసభలో చివరి రోజు జీరో అవర్, ప్రశ్నోత్తరాలను రద్దుచేశారు. గనులు, ఖనిజాల(అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ మాట్లాడారు. ఈ సమావేశాల సమయంలో సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిన తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. సభ్యులు ఈ మహోన్నత సభ గౌరవాన్ని నిలబెట్టాలని, భారత ప్రజాస్వామ్య అత్యున్నత సంప్రదాయాలకు అనుగుణంగా తమ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు.

జూలై 20న ప్రారంభమైన వర్షాకాల సమావేశాల్లో, అంతరాయాల కారణంగా ఉత్పాదకత కేవలం 39 శాతంగా ఉన్నప్పటికీ, 12 బిల్లులు ఆమోదం పొందడం లేదా వెనక్కి పంపడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశాలు నిరంతర గందరగోళం, తరచూ అంతరాయాలతో నిండిపోయి, సభా కార్యకలాపాల ను పదేపదే పట్టాలు తప్పించడం విచారకరమని అన్నారు. విలువైన సభా సమయం వృథా కావడం వల్ల జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చ, వాదోపవాదాలు జరగలేదని వెల్లడించారు. మనమందరం సమష్టిగా సభా కార్యకలాపాల్లో పాల్గొని, విలువైన సూచనలు ఇచ్చి, అర్థవంతమైన చర్చలు జరిపి ఉంటే పరిస్థితులు కచ్చితంగా భిన్నంగా ఉండేవని వ్యాఖ్యానించారు. వందేమాతరం అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల వేడి

(మొదటి పేజీ తరువాయి)

అనుకూలంగా మలుచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ భావిస్తోంది. అందుకే అగ్రెసివ్ కాన్ఫిడెంట్ ఉన్న యువ ముఖాలను బరిలోకి దింపే యోచనలో ఉంది. మరోవైపు, కోల్పోయిన కేడర్ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువ గ్రాడ్యుయేట్లను, విద్యాధికులను ముందు వరుసలో నిలబెడుతున్నారు. ఇక బీజేపీ తన అర్బన్ ఓట్ బ్యాంక్, హిందూత్వ కేడర్‌తో పాటు విద్యావంతుల మద్దతుతో రెండు స్థానాల్లో సత్తా చాటాలని గ్రౌండ్ వర్క్ వేగవంతం చేసింది.

త్వరలో ఎన్నికల సంఘం ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభించే అకాశం ఉంది. అప్పటి నుంచే అసలు వార్ ప్రారంభం కనుంది. కొందరు లీడర్లు ఇప్పటికే వందలాది ఐటీ నిపుణులు, నిరుద్యోగులతో డైరెక్ట్ కనెక్ట్ సాధిస్తుండటం ఈ కొత్తతరం రాజకీయాన్ని తెలియజేస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుపోటములను నిర్ణయించేది రెండు ప్రధాన అంశాలు. మొదటిది మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్ల ప్రాసెస్ అయితే, రెండోది ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు . ఉద్యోగ ప్రకటనల అమల్లో జాప్యం జరిగితే అది అధికార పార్టీ అభ్యర్థులకు ప్రతికూలంగా మారే ముప్పు ఉంటుంది. అదే సమయంలో ప్రతిపక్షాలు కేవలం విమర్శలకే పరిమితం కాకుండా సరైన ప్రత్యామ్నాయ అజెండాను చూపిస్తే తప్ప పట్టభద్రుల ఓట్లను ఆకర్షించలేవు. ఈ సమీకరణాల మధ్య రాబోయే గ్రాడ్యుయేట్ సమరం తెలంగాణ రాజకీయాల్లో ఒక ట్రెండ్ సెట్టర్‌గా మారబోతోంది.

# అమెరికా+ఇరాన్‌కు పాక్ మధ్యవర్తి

(మొదటి పేజీ తరువాయి)

పోషించే అవకాశాన్ని భారత్ కోల్పోయిందని అన్నారు. ప్ర ధాని మోదీ మాత్రం 'ఆలింగన' విదేశీ విధానాన్ని అనుసరిస్తున్నారని ఆరోపించారు. ఓ కాంగ్రెస్ నేతను వేదికపై హగ్‌చేసుకుని ఎగతాళి చేశారు. మోదీ టార్గెట్‌గా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ నేషనల్ కన్వెన్షన్‌లో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ యుద్ధ సమయంలో ఇందిరాగాంధీ వంటి బలమైన నాయకత్వం ఉం టే భారత్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద అవకాశంగా మారేది, కానీ పాక్ మధ్యవర్తిగా మా రిందని, మోదీజీ పక్కన నిలబడి చూస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ఇరాన్ భారత్ కు పాత మిత్రదేశమే అని, రష్యా, అమెరికా కూడా స్నేహదేశాలే అని ఆయన పేర్కొన్నారు. ఈ సంబంధాలను ఉపయోగించు కుంటే భారత్ ప్రభావవంతమైన పాత్ర పోషించేదని చెప్పారు. రాహుల్ గాంధీ చైనా సరిహద్దు అంశంలోనూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారత సైనికులు గస్తీ నిర్వహించకుండా చైనా బలగాలు అడ్డుకుంటు న్నాయని ఆరోపించారు. ప్రధాని మోదీ, రక్ష ణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా పూర్తిగా నీరసించిపోయారని విమర్శించారు. గాల్వాన్ ఘర్షణలను ప్రస్తావిస్తూ, భారత్ భూభాగం కోల్పోలేదని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యల్ని చైనా చర్చ ల్లో ఉపయో గించుకుంటోందని ఆరోపించారు. ప్రధాని మోదీకి ఇకపై రాత్రిళ్లు నిద్ర లేకుండా చేస్తామని హెచ్చరించారు. పార్లమెంట్ సమావేశాలకు అమిత్ షా రాలేదని ఎద్దేవా చేశారు. ఆర్ఎస్ఎస్‌పై పెద్ద వ్యాపార సంస్థల ప్రభావం ఉందని ఆరోపించారు. నోట్ల రద్దు, జీఎస్టీ వంటి విధా నాలు ఆర్ఎస్ఎస్ సంప్రదాయ మద్దతుదారులైన చిన్న వ్యాపారుల్ని దెబ్బతీసిందని ఆయన ఆరోపించారు.

# రాష్ట్రాల హక్కులకు ధోకా ఉండదు!

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టంచేశారు. దేశీయం గా బొగ్గు, ఖనిజాల ఉత్పత్తిని పెంచి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రాల అధికారాలను కేంద్రం లాక్కుంటోందన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. దేశవ్యాప్తంగా మౌలిక వసతుల కోసం వినియో గించే మేజర్ మినరల్స్ ఒకే విధమైన ధర ఉండేలా చర్యలు తీసుకోవడమే బిల్లు ఉద్దేశమన్నారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడారు. బొగ్గు, గనుల రంగంలో 12 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. గనుల కేటాయింపుల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ఈ--ఆక్షన్ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 2015, 2020 సంవత్సరాల్లో పలు కీలక సంస్కరణలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 141 బొగ్గు గనుల వేలం ప్రక్రియ పూర్తికాగా.. 105 మినరల్ బ్లాకుల్లో ఉ త్పత్తి ప్రారంభమైందని తెలిపారు. బొగ్గు, గనుల రంగం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు మరింత ఆదాయం అందేలా కేంద్రం చర్యలు తీ సుకుందన్నారు. 2014కు ముందు రాష్ట్ర ప్రభుత్వాలకు రెవెన్యూ షేర్ ద్వారా రూ.13,258 కోట్లు మాత్రమే వచ్చేవని, ప్రస్తుతం అది సుమారు రూ.71 వేల కోట్లకు పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. గ తంలో రాష్ట్రాలకు 65 శాతం రెవెన్యూ వాటా ఉం డగా.. సంస్కరణల కారణంగా ప్రస్తుతం 88 శాతానికి పెరిగిందని, అదే సమయంలో కేం ద్రం వాటా 35 శాతం నుంచి 12 శా తానికి తగ్గిందని వివరించారు. కేంద్రం తన వాటాను తగ్గించుకుని రాష్ట్రాలకు ఎక్కువ ప్రయోజనం కల్పిస్తుందని చెప్పారు. బొగ్గు రంగంలోనూ రాష్ట్రాల ఆదాయం గణనీయంగా పెరిగిందని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2014- రాష్ట్రాలకు సుమారు రూ.12 వేల కోట్ల రెవెన్యూ మాత్రమే రాగా.. ప్రస్తుతం రూ.58,592 కోట్లకు పెరిగిందన్నారు. రాష్ట్రాల వాటా గతంలో 55 శాతం ఉండగా.. ఇప్పుడు 90 నుంచి 96 శాతం వరకు పెరిగిందని వివరించారు. ఆక్షన్ ప్రీమి యం, రాయల్టీ మొత్తాలను కూడా వంద శాతం రాష్ట్రాలకే అందిస్తున్నామని, ఇందులో కేంద్రం ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూముల వేలమే మీ పనా?

హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రజాతీర్పు)

ఈ మేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ.. నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడికక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటు అని విమర్శించారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం. 83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో టీజీఐఐసీ వేలం వేయడానికి సిద్ధం కావడం తీవ్రంగా ఖండించారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ కోర్టు మెట్లు ఎక్కిన రేవంత్ రెడ్డి.. నేడు ముఖ్యమంత్రి అయ్యాక అదే భూమిపై థర్డ్ పార్టీ హక్కులు సృష్టించేలా వేలానికి ఎలా అనుమతిస్తున్నారని, ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా? అని ప్రశ్నించారు. జీవో నెం. 4 ద్వారా సర్వే నం. 83ను హెరిటేజ్ సైట్‌గా గుర్తించినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయని, హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోంది? మీ అనుయాయులకు మేలు చేసేందుకేనా? అని నిలదీశారు. గతంలో ఇదే సర్వే నంబర్‌లోని 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు రూ. 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్బీఐ కోర్టుకు ఎక్కగా, కోర్టు అంక్షితలు వేసిందని, ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని గుర్తు చేశారు. అయినా అదే సర్వే నంబర్‌లో మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటి? న్యాయ వ్యవస్థ అంటే మీకు గౌరవం లేదా? అని ప్రశ్నించారు. భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. రూ. 2,000 కోట్ల విలువైన హెరిటేజ్ భూములను అమ్మే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువలేదా?, భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న టీజీఐఐసీ వేలాలను వెంటనే నిలిపివేయాలని, అలాగే సర్వే నం.83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బయటకుతీసి సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. హక్కులు, వివాదాలు తేలకముందే ఈ భూములను కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు అందించాల్సిన విలువైన హెరిటేజ్ భూములను అమ్మాలని చూడటం దారుణమని, రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని హితవు పలికారు. అనుముల బ్రదర్స్ ప్రయోజనాల కోసం కాదు.. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ముఖ్యమంత్రిగా ఉండాలని, లేదంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హెచ్చరించారు.



## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన యువజన కాంగ్రెస్ నాయకులు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 13 ప్రజా తర్పు**

బుధరావుపేట యువజన కాంగ్రెస్ నాయకులు సింగ్ ఉదయ నానమ్మ నోముల యశోద ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అక్రమ్,జలిక లింగన్న , నజీర్,నగరబోయిన మహేష్, శివ చారి,తరుణ్, అస్లాం,అనుప రాజు, వంశీ, యోగి,ఇనాం, బోర మురళి. జిల్లోజ్ ప్రశాంత్. ఆఫ్రోజ్,తదితరులు పాల్గొన్నారు.



## వార్డులో రోడ్ల మీద ఉన్న నీటిగుంతలు పూడ్చివేయిచ్చిన కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 13 ప్రజాతీర్పు**

నర్సంపేట పట్టణంలోని 22 వార్డులో రోడ్లపై ఏర్పడిన నీటి గుంతల వలన రోడ్లపై ప్రయాణించే ప్రజలు అసౌకర్యంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన స్థానిక కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్, వైస్ ఛైర్మన్ గంధంనరేందర్ సహకారంతో మొరం వెట్ మిక్స్ తో గుంతలను పూడ్చి వేయించడం జరిగినది అదేవిధంగా పాకాల సెంటర్ లోరేపు జరగబోయే కనకదుర్గమ్మ బోనాల ఉత్సవంలో భాగంగా గుడి యొక్క ఆవరణము శుభ్రం చేయించడం మొరం పోయించడం జరిగినది బాణాల ప్రసన్న శ్రీనివాస్. 22వ వార్డు కౌన్సిలర్ నర్సంపేట.



## కంప్యూటర్ కంటాపై రెండు కిలోల బాటు.. రేషన్ డీలర్ల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు
- వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 13 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా కిలా వరంగల్ మండల్ పరిధిలోని శివనగర్ ఏరియాలో ఈరోజు సామాజిక తనిఖీ చేస్తున్న క్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ కిలా వరంగల్ మండలం శివనగర్ లోని కంట్రోల్ షాప్ 9 లో ప్రజలకు రైస్ ఇచ్చే క్రమంలో బియ్యం కంప్యూటర్ కంటపైన రెండు కిలోల బాటు వేసి జోకుతూ పేద ప్రజలను మోసం చేస్తూ అవినీతికి పాల్పడుతున్న 9వ నెంబర్ షాపు యజమానిపై చర్యలు తీసుకోవాలని స్థానిక కిలా వరంగల్ తాసిల్దార్ దృష్టికి తీసుకు పోవడం జరిగినది అలాగే సివిల్ సప్లై అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగినది కిల వరంగల్ మండలంలోని కొన్ని రేషన్ షాపుల డీలర్లు అవినీతికి పాల్పడుతూ కంప్యూటర్ పైన రెండు కిలోల బాటు వేసి పేద ప్రజలను మోసం చేస్తున్నారు ఇట్టి విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ జిల్లాలలో అవినీతికి పాల్పడుతున్న రేషన్ డీలర్ల పై సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ వరంగల్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.



## 58 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్టుల పంపిణీ

**కోరుట్ల ఆగస్టు 13 (ప్రజాతీర్పు )**

మండలంలోని పైడిమడుగు ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా చేరిన 58 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన దాతలు స్పోర్ట్స్ టీషర్టులను బహూకరించారు.గ్రామస్తులు తోకల ప్రవీణ్, అల్లెపు గంగాధర్, బత్తుల లింగం, పారిపెల్లి విజయ్, కట్టేకోల రాము విద్యార్థులకు టీషర్టులను అందజేశారు.విద్యార్థుల పట్ల అభిమానంతో టీషర్టులను అందజేసిన దాతలకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల అభివృద్ధికి గ్రామస్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# పోలీసుల పేరుతో రూ.70 వేల సైబర్ మోసం 28 కేసుల నిందితులు అరెస్ట్

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఆగస్టు 13**



పోలీసులమని పరిచయం చేసుకుని అమాయక ప్రజలను నమ్మించి, ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా డబ్బులు బదిలీ చేయించుకుంటున్న అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాకు చెందిన ఇద్దరు సభ్యులను చందుర్తి పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. పోలీసులమని పరిచయం చేసుకుని అమాయక ప్రజలను నమ్మించి, ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా డబ్బులు బదిలీ చేయించుకుంటున్న అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాకు చెందిన ఇద్దరు సభ్యులను చందుర్తి పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఈ మేరకు గురువారం చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు నిందితుల వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లా మోతే మండలానికి చెందిన, ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లోని అల్మాస్‌గూడలో నివాసం ఉంటున్న కిలుకాని సాయిచంద్,సూర్యాపేటకు చెందిన, ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లో నివాసం ఉంటున్న కట్కూరి శరత్ కుమార్ కలిసి సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితులు గూగుల్, టెలిగ్రామ్ అప్లికేషన్ల ద్వారా మీసేవ కేంద్రాలు, మనీ ట్రాన్సాక్షన్ సెంటర్లకు సంబంధించిన ఫోన్ నంబర్లను సేకరించేవారు. అనంతరం అమాయక బాధితులకు ఫోన్ చేసి, తాము ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డి అనే పోలీస్ అధికారిగా పరిచయం చేసుకునేవారు. పోలీస్ అధికారులకు అత్యవసరంగా ఆసుపత్రి ఖర్చుల కోసం డబ్బులు అవసరమయ్యాయని, వెంటనే ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించాలని బాధితులను నమ్మించేవారు. తమ నేరానికి అనుగుణంగా ముందుగానే ఓ పెట్రోల్ బంక్ సిబ్బందిని సంప్రదించి, తమ వాహనం లేదా బోర్ బండి రిపేర్‌కు వచ్చిందని చెప్పేవారు. తమ సార్ డబ్బులు వారి ఫోన్ నంబర్‌కు పంపిస్తారని చెప్పి, పెట్రోల్ బంక్ సిబ్బంది ఫోన్ నంబర్‌ను తీసుకునేవారు. అనంతరం ఆ నంబర్‌ను మీసేవ నిర్వాహకులకు ఇచ్చి, బాధితుల నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు బదిలీ చేయించేవారు. డబ్బులు బదిలీ అయిన తర్వాత నిందితులు పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి నగదును తీసుకునేవారు. ఇదే తరహాలో నిందితులు చందుర్తి మండలానికి చెందిన చిలుక పెంటయ్యకు ఫోన్ చేసి, తాము చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డిగా పరిచయం చేసుకున్నారు. తన బాబు ఆరోగ్యం బాగోలేక హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేర్పించామని, అత్యవసరంగా రూ.70 వేల అవసరముందని, డబ్బులు పంపిస్తే హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఇస్తానని పెంటయ్యను నమ్మించారు. నిందితులు చెప్పిన మాటలను నిజమని నమ్మిన పెంటయ్య డబ్బులు పంపేందుకు సిద్ధమయ్యాడు. దీంతో నిందితులు హైదరాబాద్‌కు చెందిన ఓ పెట్రోల్ బంక్ ఫోన్ నంబర్‌ను పెంటయ్యకు ఇచ్చారు. వారు చెప్పిన నంబర్‌కు పెంటయ్య రూ.70 వేల నగదును ఆన్‌లైన్‌లో బదిలీ చేశాడు. డబ్బులు పంపిన అనంతరం నిందితులు తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేశారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన పెంటయ్య చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ రవీందర్, ఎస్సై రమేష్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్సై జునైద్‌తో పాటు సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలను ఉపయోగించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.18 వేల నగదు, నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేసిన సీఐ రవీందర్, ఎస్సై రమేష్, ఆర్ఎస్సై జునైద్, సిబ్బంది అనిల్, గంగారెడ్డిని డీఎస్పీ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఇద్దరు నిందితులపై మొత్తం 28 కేసులు నమోదైనట్లు డీఎస్పీ శ్రీనివాసులు స్పష్టం చేశారు.



## ధర్మపురి క్షేత్రం అభివృద్ధితో మారనున్న రూపురేఖలు..

- కుంభమేళా తరహాలో పుష్కరాలు నిర్వహిస్తాం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 13**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నా మని ధర్మపురి క్షేత్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ధర్మపురి రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురి 15వ వార్డు అంబేద్కర్ భవన నిర్మాణ పనులను మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ధర్మపురి పట్టణంలోని వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ధర్మపురిలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అంబేద్కర్ భవన నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. మరో రెండు అంతస్తులు విద్యార్థుల చదువు కావలసిన ఏర్పాట్లు చేస్తామని మంత్రి వివరించారు. ధర్మపురి క్షేత్రం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రూ.117 కోట్లు కేటాయించగా ఇందులో ధర్మపురిలో రూ. 37 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వీటితోపాటు టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 15 కోట్లతో పాటు అమృత పథకం ద్వారా నిధులు సాధించి ధర్మపురి లో అభివృద్ధి పనులు కొనసాగిస్తామని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ధర్మపురి క్షేత్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగి ధర్మపురి రూపురేఖలు మారనున్న ట్లు మంత్రి వివరించారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ తోపాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 13**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంచిర్యాల జోన్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, వివిధ నేరాలకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమపద్ధతిలో,భద్రపరచాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని అమలు చేసి,అన్ని రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు.స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి, దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత స్థితిగతులు, నిందితుల అరెస్టులు, పెండింగ్‌లో ఉన్న కేసులు,వాటి పెండింగ్‌కు గల కారణాలను ఇన్స్పెక్టర్ అశోక్,ఎస్ఐ సంతోష్‌లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి,ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను సమీక్షించారు.విధుల్లో ఉన్న బ్లూకోట్స్ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి వారి స్థాన వివరాలు, విధుల గురించి తెలుసుకున్నారు. కోర్టు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారి విధులు,ఆ రోజు కోర్టులో విచారణకు ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ...., కనిపించేలా పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.నేరాల నియంత్రణకు అధికారులు,సిబ్బంది సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఏమాత్రం ఉపేక్షించవద్దని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ తనిఖీలో శ్రీరాంపూర్ ఇన్స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 13 ప్రజా తీర్పు**



టీపీటీఫ్ జిల్లా ప్ర. కార్యదర్శి ఈదుల వీరస్వామి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మొదటి దశలో భాగంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా మండల తహాసిల్దార్ నర్సంపేట ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం యుఎస్పీసీ నాయకులు టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి మాట్లాడుతూ పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలైనా అమలు చేయడం లేదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డి ఎ లు పెండింగ్లో ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షనర్ల కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం లేదని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయకపోవడం, అశాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని, పర్యవేక్షకు పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీ, మోడల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ఈనెల 21వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహించనున్నామని, అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి నాయకులు ఎస్.కె. సర్దార్ , కొమ్మాలు,రమేష్,నందగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నైతిక బాధ్యతతో రాజీనామా చేయాలి...

- మాజీ మంత్రి, బి ఆర్ ఎస్
- రాష్ట్ర కార్యదర్శి టి. జీవన్ రెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 13.**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి , బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ తో కలిసి గురువారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నిరుపేద వర్గాల కు సామాజిక భద్రత కోసం ఆసరా పెన్షన్ రెండు వందలు ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తో కెసిఆర్ పదింతలు రూ. 2000 లకు పెంచారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పెన్షన్ 2000 నుండి 4000 చేస్తామని, ఆడబిడ్డలకు 2500 ఇస్తామని చెప్పి, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచి 32 మాసాలు గడుస్తున్న, పెన్షన్ మంజూరు పై నిర్లక్ష్యం వహించారు. ఆగస్టు 15 నుండి 7 రకాల పెన్షన్ లో వృద్ధాప్య పెన్షన్, బీడి కార్మికుల పెన్షన్ చేర్చలేదు. ప్రాధాన్యత ఇవ్వాల్సిన వృద్ధాప్య పెన్షన్ పట్టించుకోలేదు. ఆడబిడ్డలకు 2500 పెన్షన్ మాటే లేదు. కేసీఆర్ ప్రత్యేకముగా బీడీ కార్మికులకు పీ ఎఫ్ చెల్లించిన 52 ఏళ్ల తర్వాత వస్తుంది. బీడీ కార్మికులకు తోడు నిలవాలని దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ బీడీ కార్మికులకు 2000 పెన్షన్ ఇచ్చారు. నిరుపేద వర్గాల కుటుంబాలకు అండగా నిలవాలని కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ 50000 నుండి 100000 అందించారు. కెసిఆర్ కళ్యాణ లక్ష్మి శాదిముబ్రాక్ కుల మతాలకు అతీతంగా అమలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మీ కి అదనంగా తులం బంగారం ఇస్తామని, ఆడబిడ్డలకు 2500 ఇస్తామని ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించారు. రేవంత్ రెడ్డి వృద్ధుల పోషణ నిర్లక్ష్యం చేస్తే శిక్షించే విధము గా తల్లిదండ్రుల సంరక్షణ చట్టం చేశారు. చట్టాన్ని రూపొందించినా రేవంత్ రెడ్డి చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు.. ప్రభుత్వం వృద్ధులను కన్నా బిడ్డల్ల చూసుకోవాల్సి ఉండగా వృద్ధుల సంక్షేమం విస్మరిస్తున్న రేవంత్వారెడ్డి కూడా శిక్షారులే.. వృద్ధులు అవ్వలు, తాతలకు పెన్షన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. పెన్షన్ ల పంపిణీ పై చట్టబద్ధత ను ప్రశ్నిస్తే ప్రభుత్వం అమలు చేయాల్సి ఉండగా, కనీసం కోర్టులో కౌంటర్ పిటిషన్ కూడా దాఖలు చేయలేదు.. ప్రభుత్వ నిర్లక్ష్యం తో కళ్యాణ లక్ష్మి కార్యక్రమం నిలిచిపోవడం సిగ్గుచేటు. దశాబ్ద కాలంగా అమలు అవుతున్న పథకాన్ని అమలు చేయాలని కనీసం కౌంటర్ దాఖలు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. కళ్యాణ లక్ష్మి తో కెసిఆర్ ను ప్రతి ఇంట మేన మామ గా భావించారు. ఎవ్వరు ఊహించని విధంగా కేసీఆర్ కళ్యాణ లక్ష్మి శాదిముబ్రాక్, బీడీ కార్మికుల పెన్షన్ పథకాలు అమలు చేశారు. కేసీఆర్ అమలు చేసిన వృద్ధుల పెన్షన్, కళ్యాణ లక్ష్మి, బీడీ కార్మికుల పెన్షన్ అమలు అవుతున్న పథకాలు కూడా కొనసాగించలేకపోవడం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుంది. కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు ఇస్తామన్న 2500 ఇవ్వడం లేదు. విద్యావంతులు, గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలు పట్టణ ప్రాంతాల్లో ఉత్తర తెలంగాణ లో ఆడబిడ్డలకు అత్యధికంగా ఉపాధినిస్తున్న బీడీ పరిశ్రమ. తోబుట్టువు..ఆడబిడ్డ.. కన్న తల్లి లాంటి మహిళల కు పెన్షన్ ఇవ్వకుండా ఉసురు ఎందుకు పోసుకుంటున్నావు అని రేవంత్ రెడ్డి నీ నిలదీశారు. హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు రేవంత్ రెడ్డి పని తీరుకు చెంప పెట్టు.. మహిళలు అంటే రేవంత్ రెడ్డి ఎంత వివక్ష యో తెలుస్తుంది. ముఖ్యమంత్రికి ఏ మాత్రం నైతికత ఉన్నా రాజీనామా చేయాలి.. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసును నీరు గార్చారు అని ఆరోపించారు. ప్రభుత్వం పై భారం పడుతుందని సంక్షేమ పథకాలు తగ్గించే కుట్రలో భాగంగా నే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. రేవంత్ రెడ్డి మహిళల ఉసురు పోసుకోవడం మానుకోవాలి... వృద్ధాప్య పెన్షన్, బీడీ కార్మికుల పెన్షన్,ఆడబిడ్డలకు పెన్షన్ తక్షణమే అమలు చేయాలి.. రేవంత్ రెడ్డి కి జ్ఞానోదయం కలగాలి. తక్షణమే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పునరుద్ధరించేలా చర్యలు చేపట్టి, చెంపలు వేసుకోవాలి. సమావేశంలో శీలం ప్రవీణ్ కుమార్, వొళ్ళం మల్లేశం, గాజుల రాజేందర్, మున్నా, కళ్లేపల్లె దుర్గయ్య, కోరుకంటి రాము, తోట హరీష్, సతీష్ కుమార్, పల్లె రవి ,రాధా కిషన్, గంగా రెడ్డి, పొనగంటి మహేష్, రమేష్ బాబు, బర్కం మల్లేశం, నరేష్ గౌడ్, కచ్చు హరీష్, సాయి, మహేష్ గుండా మధు,మధు,అనిల్, రాజేందర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉన్నాం

- చేనేత హబ్‌గా గర్శకుర్తిని తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు/గంగాధర, ఆగస్టు 13 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉన్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం గర్శకుర్తి గ్రామస్తులు గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు దశాబ్ద కాలంగా కోరుతున్నారని తెలిపారు. అసెంబ్లీలో మండలాల ఏర్పాటుపై తీర్మానం జరిగిన సమయంలో గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గర్శకుర్తిని చేనేత హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులకు మరింత ఆర్థిక చేయూత అందించేందుకు సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గర్శకుర్తికి ఆహ్వానించి, చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్, గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు గుండ రాజేశం, చిప్ప చక్రపాణి, దూస రాజమౌళి, అన్నాల్ దాస్ శ్రీనివాస్, కొలిపాక రాజు, మల్లికార్జున్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలాజీ పాఠశాలలో 'హర్ ఘర్ తిరంగా'

**నర్సంపేట రూరల్, ఆగస్టు 13, ప్రజా తీర్పు ప్రతినిధి:**



బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన నర్సంపేట లోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాలలో హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అందరిలో దేశభక్తి జాతీయ జెండాపై గౌరవాన్నిపెంపొందించేందుకే భారత ప్రభుత్వం హర్ ఘర్ తీరంగా నునిర్వహిస్తుందని. ప్రతి ఒక్కరూ దేశం పట్ల భక్తిశ్రద్ధలతో గౌరవంతో ఉండాలని తెలిపారు. నరేంద్ర మోడీపిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగర వేయాలన్నారు.అంతేకాకుండా చిన్నతనం నుండి దేశం పట్లగౌరవాన్నిపెంపొందించేలా విద్యార్థులందరూ జెండాలతో ర్యాలీని నిర్వహించారు. ఇందులో ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## గ్రామాల్లో వైభవంగా శ్రీరామ హృదయ కలశ పూజ

**రామడుగు, ఆగస్టు 13 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని షానగర్, పందికుంటపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో గురువారం శ్రీరామ హృదయ కలశ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి 70వ తిరునక్షత్ర మహోత్సవాలను పురస్కరించుకుని గ్రామాలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహించారు. కలశాలను గ్రామ వీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించి అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి పూలు, పండ్లతో పాటు బియ్యాన్ని తీసుకొచ్చి శ్రీరామ నామస్మరణతో కలశానికి సమర్పించారు. అనంతరం బియ్యంతో తయారు చేసిన ప్రసాదాలను గ్రామంలోని ప్రజలందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ, పందికుంటపల్లి సర్పంచ్ దయ్యాల లత, కిష్టాపూర్ సర్పంచ్ వేల్పుల మధు, శ్రీరామ కలశ రామడుగు మండల బాధ్యులు, వెలిచాల మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, మాజీ సర్పంచులు సైండ్ల నర్సింగ్, గునుకొండ అశోక్‌కుమార్, దయ్యాల లత, మాజీ ఎంపీటీసీలు సైండ్ల సువర్ణ, కటకం రాజిరెడ్డి, దయ్యాల వీరమల్లు, చిరుత అంజయ్య, సైండ్ల తిరుపతి, పర్లపెల్లి సురేష్, కొత్త అనిల్, పెంటి శంకర్, జంగిలి రాజిరెడ్డి, బిర్లా వినోద్, పురం శెట్టి లక్ష్మణ్, పాల్గొన్నారు.




## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### హమాలి వర్కర్స్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) ఆగస్టు 13**

గార్ల ఎన్నికల ముందుకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు మొత్తం హమాలి కార్మికుల శ్రేయస్సును కాంక్షించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గురువారంసిపిఎం జిల్లా నేత కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక పట్టణ కేంద్రం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆల్ అమాలి యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శారదకు సమర్పించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆయన ప్రశ్నించారు? సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో హమాలీలకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబటి వీరస్వామి హమాలి సంఘం నాయకులు యు మల్లయ్య డి ప్రవీణ్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయా ఐక్యతకు ప్రతీక తిరంగ ర్యాలీ..

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 13.**



జగిత్యాల: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక టౌన్ హాల్ నుండి తహసీల్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు తో కలిసి బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబూని నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీ దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. భారతమాతకు జై, వందేమాతరం నినాదాలతో జగిత్యాల పట్టణం మార్మోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నారపాక అశోక్, ఆముద రాజు, సింగం పద్మ, ఒరుగంటి చంద్రశేఖర్, హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత మరియు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సింగిల్ విండో చైర్మన్: బండారి మల్లయ్య

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) ఆగస్టు 13**

బయ్యారం స్థానికమండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులై ఉండి అనారోగ్యంతో మరణించిన సభ్యులు మద్దెల వీరభద్రం కుటుంబ సభ్యులకు గురువారంసింగిల్ విండో చైర్మన్ బండారి మల్లయ్య "లక్ష రూపాయలు" ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సంఘం ముఖ్య ఉద్దేశమని, రైతుల అభివృద్ధి ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తాయని అన్నారు. అలాగే 59 సంవత్సరాలు లోబడి ఉన్న రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉండి రుణాల పొందిన రైతులు ఎవరైనా అనుకోకుండా ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మృతి చెందితే వారికి డిసిసిబి ఖమ్మం వారి సౌజన్యంతో సంరక్షణ సంక్షేమ నిధి (గ్రూప్ ఇన్సూరెన్స్) ద్వారా మరణించిన కుటుంబానికి భరోసాగా లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ అందిస్తామని అందులో భాగమే స్థానిక మండల పరిధి కోటగడ్డ గ్రామానికి చెందిన మద్దెల వీరభద్రం మరణించగా వారి భార్య మద్దెల అన్నపూర్ణ కి ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ ముఖ్య కార్యనిర్వాహణాధికారి రేగళ్ల సురేందర్ బాబు , సిబ్బంది గట్ల అనూష, తుడుం రాజేష్,మాలోత్ సురేష్, పాల్గొన్నారు.



## 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి

- విద్యాశాఖలో జీఓ 190ను వెంటనే అమలు చేయాలి: ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్

**కోరుట్ల ఆగస్టు 13 (ప్రజాతీర్పు)**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే వేతన సవరణ (పీఆర్సీ) అమలు చేయాలని ఎస్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ డిమాండ్ చేశారు.గురువారం ఎస్టీయూ కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పీఆర్సీని ఇకపై జాప్యం చేయకుండా 51 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని కోరారు.317 జీఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు ఊరట కల్పించేందుకు జారీ చేసిన జీఓ 190ను విద్యాశాఖలో కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 80 ఏళ్లుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం ఎస్టీయూ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు సిరిపురం రాజేష్, జిల్లా నాయకులు పరందాం, ఎండీ నజ్మోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## సింగిల్ విండో చైర్మన్ పదవుల్లో యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి


- అఖిలభారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 13:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరపతి లి. ( సింగిల్ విండో) చైర్మన్ పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయనున్న క్రమంలో జనాభా దామాషా ప్రకారం గా యాదవులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఎండపల్లి మండలం రాజారాం పల్లి లో పాత్రికేయ సమావేశంలో మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో యాదవులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తీవ్రంగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలు యాదవుల్లో ఉన్నారని వారిని గుర్తించి యాదవ సామాజిక వర్గానికి చెందిన అలాంటి కార్యకర్తలకు చైర్మన్ పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎలుక భగవాన్ యాదవ్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలుపు కోసం ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని మెజార్టీ యాదవులంతా మద్దతు తెలిపారని, ఆయన గెలుపు కోసం కృషి చేసిన యాదవ సామాజిక వర్గానికి చెందిన కార్యకర్తను గుర్తించి ఎండపల్లి సింగిల్ విండో చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. అలాగే ధర్మపురి నియోజకవర్గంలోని నంది మేడారం, జైనా, చందోలి, నంచర్ల సింగిల్ విండో చైర్మన్ పదవులు సైతం యాదవులకే కేటాయించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్, వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షుడు మాచర్ల రాజేందర్ యాదవ్, నాయకులు బైకని రవీందర్ యాదవ్, జల్లెల్ల కనుకయ్య యాదవ్, జక్కుల రవి కుమార్, సమ్మెట బాపు రాజు, మాచర్ల రమేష్, బూస మహేందర్, ఏదుల మణిదీప్, నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి ప్రెస్‌క్లబ్ పరామర్శ

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 13 ,(ప్రజా తీర్పు)**



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వీడియో జర్నలిస్టు పంది కుమార్ తండ్రి పంది వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆయన కుటుం బాన్ని పరామర్శిం చారు. మృతుని నివాసానికి వెళ్లిన జర్నలిస్టులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ తరపున రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు అంకరి ప్రకాష్, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్, టెంజూ జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్, లైశెట్టి రాజు, కేతిరెడ్డి పవన్‌రెడ్డి, ఇజ్జగిరి వెంకటేష్, శేఖర్, గంట రవి, మూల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మడేలయ్య ఆలయ నిర్మాణానికి సహాయం చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను కోరిన తాండూరు రజక కులస్తులు

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు, తాండూరు మండల రిపోర్టర్) ఆగస్టు 13**

బెల్లంపల్లి: తాండూరు మండలానికి చెందిన రజక కులస్తులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మర్యాదపూర్వకంగా కలిసి తమ కులదైవమైన మడేలయ్య స్వామి ఆలయ నిర్మాణానికి సహాయం చేయాలని కోరారు. తాండూరు సబ్‌స్టేషన్ సమీపంలోని మేకల చెరువు కట్ట కింద మడేలయ్య స్వామి ఆలయాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఆలయ నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు వారు వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ సానుకూలంగా స్పందించి, ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు రజక కులస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్, వైస్ ప్రెసిడెంట్ మోమిన్ అలీ, ప్రధాన కార్యదర్శి నవీన్ పటేల్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట శ్రీను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోయిల్ పటేల్తో పాటు రజక కులస్తులు చంద్రగిరి సాంబయ్య, రాద్దండి రమేష్, గురవయ్య, రమేష్, సతీష్, బాపు, మల్లేష్, దయాకర్, శ్రీనివాస్, శంకర్, రాజేశం, అన్నారపు శంకర్, మహేష్, లక్ష్మణ్, తిరుపతి, మొండి, రవి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లు కూడా ఇవ్వాల్సిందే..

**బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి**

**జమ్మికుంట ఆగస్టు 13 ప్రజాతీర్పు**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన 420 హామీలలో భాగంగా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లను కూడా వెంటనే అమలు చేయాలని ఇల్లందకుంట మండల బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గత ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పెన్షన్లను పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ రెండున్నరేళ్లు గడిచినా పెన్షన్ల పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా ప్రజలను మభ్యపెడుతోందని పవన్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రకటించిన నేపథ్యంలో మీ-సేవ కేంద్రాలకు వెళ్లిన వృద్ధులు, బీడీ కార్మికులకు సంబంధించి దరఖాస్తు చేసుకునే ఆప్షన్ సైట్‌లో కనిపించడం లేదని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లో కూడా వృద్ధాప్య, బీడీ కార్మికుల వివరాల నమోదు కోసం ప్రత్యేకంగా ఎలాంటి కాలమ్ లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారా? లేదా? సైట్‌లో ఆప్షన్ కనిపించకపోవడానికి ఏమైనా సాంకేతిక సమస్య ఉందా? అనే విషయాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని మట్ట పవన్ రెడ్డి డిమాండ్ చేశారు.అలాగే ఆగస్టు 15 నుంచి పెన్షన్లను పెంచి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, వృద్ధులు, బీడీ కార్మికులకు కూడా పెంచిన పెన్షన్‌ను అందించాలని కోరారు. హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక మన జాతీయ జెండా

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్.

**జమ్మికుంట ఆగస్టు 13 ప్రజాతీర్పు**



"మన జాతీయ జెండా మన దేశ గౌరవానికి ప్రతీక అని, మువ్వన్నెల జెండా మనందరిలో దేశభక్తిని, ఐక్యతను స్ఫూర్తిని నింపుతుంది" అని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు.'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుండి భారీ జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... "మన దేశం మన జెండా మన గర్వం" అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని, ప్రతి గుండెలో భారతమాతపై అమితమైన ప్రేమ వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దేశం కోసం, దేశ ప్రజల సంక్షేమం కోసం మనమంతా ఒక్కటై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య వేడుకలను వైభవంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 13 ,(ప్రజా తీర్పు)**

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, వైభవంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వేడుకల ఏర్పాట్లను డీసీపీ రామ్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఆగస్టు 15న నిర్వహించే వేడుకలకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పరేడ్ నిర్వహణకు సంబంధించి జరుగుతున్న రిహార్సల్స్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో బి. గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ల అందిస్తాం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...
- నూతన పెన్షన్ల కోసం ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 13.**



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్ల పంపిణీ పై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లి ఎన్నో రోజులుగా నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హులైన వర్గాలకు నూతన పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో బిల్ కలెక్టర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నూతన పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల మేర పెన్షన్లు ప్రభుత్వం అందిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం అందుతున్న పెన్షన్లకు అదనంగా నూతన పెన్షన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అర్హులైన వారందరికీ సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గీత కార్మికులు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు నుంచే పెన్షన్ పొందే అవకాశం కల్పిస్తున్నామని, దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన ప్రకారం పెన్షన్ అందిస్తామని మంత్రి తెలిపారు. నూతన పెన్షన్లతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నూతన పెన్షన్లకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి సీతక్కకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో పర్యటించిన సమయంలో కొత్త పెన్షన్ల కోసం అనేక మంది ప్రజలు తమకు విజ్ఞప్తులు చేశారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

### ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు

తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

### ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య

రాష్ట్రంలోని యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే చోట నాణ్యమైన విద్యను అభ్యసించేలా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు పెండింగ్ బిల్లుల చెల్లింపులు గురుకులాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.1,000 కోట్ల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసిందని మంత్రి తెలిపారు. సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన బిల్లులను ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### సాగునీటికి కొరత లేకుండా చర్యలు

సాగునీటి అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల సమీక్ష నిర్వహించారని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో వెలుమ కార్పొరేషన్ చైర్పర్సన్ జువ్వాడ నరసింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్, డి ఆర్ డి ఓ రఘువరన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ సమగ్ర అభివృద్ధి రోడ్డు విస్తరణ పై సమావేశం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 13**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకట స్వామి, అధ్యక్షతన బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మరియు ఏజీఎం, సంతోష్ కుమార్, బెల్లంపల్లి ఏసీపీ, కిరణ్ కుమార్, మరికొందరు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని రోడ్డు విస్తరణకు సంబంధించిన అడ్డంకులు, చేపట్టవలసిన కార్యాచరణ పై సంబంధిత అధికారులకు వివరించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి, దావ స్వాతి-రమేష్ బాబు. మరియు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రహదారికి ఇరువైపులా ఉన్న సింగరేణి సంస్థకు సంబంధించిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని జనరల్ మేనేజర్ రాధాకృష్ణ గారిని కోరడం జరిగింది. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అదేవిదంగా గోల్ బంగ్లా బస్తి వద్ద సింగరేణికి సంబంధించిన విద్యుత్ స్తంభాలను జిఎం తో కలిసి పరిశీలించడం జరిగింది.. అనంతరం బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి సంబంధించి మార్కెట్ ఏరియాలో ఉన్న బంకర్ పక్కన స్థలాన్ని కేటాయించి,సహకరించాలని మున్సిపల్ చైర్పర్సన్ సింగరేణి జిఎం ని కోరడం జరిగింది..సానుకూలంగా స్పందించి అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చిన మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ,కి, ఏజీఎం సంతోష్ కుమార్,కి మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, సింగరేణి అధికారులు, సిబ్బంది, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు...



## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 13**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో 15 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు బెల్లంపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా.డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో పౌష్టికాహార కిట్లను అందిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా కోలుకునేందుకు సహకరించాలని కోరారు. జిల్లాలో మరింత మంది దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు పౌష్టికాహార కిట్లను అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని,నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలు, చికిత్స, మందుల వినియోగం, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి వైద్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి, బెల్లంపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు టీం సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది, సీహెచ్ఓలు పుట్ట సత్తయ్య, నాందేవ్, కాకిరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, క్షయ వ్యాధి నియంత్రణ బెల్లంపల్లి కోఆర్డినేటర్ శశికాంత్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీ శంకర్, మురళి యాదవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ,

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు తగవు

- నువ్వు ఖమ్మం రెడ్డి వి అయితే మేం కరీంనగర్ కౌశిక్ రెడ్డి మనుషులం
- కమలాపూర్ సభను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదు
- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ దిలీప్ కుమార్, వైస్ చైర్మన్ జావేద్

**జమ్మికుంట ఆగస్టు 13 ప్రజాతీర్పు**



కమలాపూర్‌లో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ , మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ సంయుక్తంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమలాపూర్ సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందనే వాస్తవాన్ని మాత్రమే ప్రస్తావించారని తెలిపారు. అదేవిధంగా కమలాపూర్‌లో ఉప్పల్ మండలంగా ప్రకటించాలని ప్రజల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఈ అంశాలను వక్రీకరించి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని, రైతులు, యువత, మహిళలు, దళితులు, బీసీలు, అభివృద్ధి, సాగునీరు, నిధులు, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల మద్దతుతో పనిచేస్తున్న నాయకులను వ్యక్తిగతంగా కించపరచే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని పేర్కొన్నారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, హుందాతనం పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రజా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా గట్టిగా స్పందిస్తాయని హెచ్చరించారు. రాజకీయ విభేదాలు ప్రజా సమస్యల పరిష్కారానికే పరిమితం కావాలని, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మదిలో ఉన్నాయని, రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు..

# పోలీసుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందుతుల అరెస్ట్.

- గూగుల్, టెలిగ్రామ్ ద్వారా మీసేవ, మనీ ట్రాన్స్‌ఫర్ కేంద్రాల వివరాల సేకరణ.
- బాధితుల నుండి సుమారు 15 లక్షల వరకు మోసాలు.
- నిందుతులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలల్లో 28 కి పైగా కేసులు.
- నిందుతుల నుంచి మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, రూ.18 వేల నగదు స్వాధీనం.
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు.



(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 13

నల్గొండ జిల్లా మోతే మండలానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లోని అల్మాస్‌గూడలో నివాసం ఉంటున్న కిలుకాని సాయిచంద్ (30) సూర్యాపేటకు చెందిన వ్యక్తిగా, ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లో నివాసం ఉంటున్న కట్కూరి శరత్ కుమార్ (31) అనే వ్యక్తులు మీసేవ కేంద్రాలు, మనీ ట్రాన్సాక్షన్ సెంటర్లకు సంబంధించిన ఫోన్ నంబర్లను గూగుల్, టెలిగ్రామ్ ద్వారా సేకరిస్తు అమాయక బాధితులకు ఫోన్ చేసి, తాము~ూూ× శ్రీనివాస్ రెడ్డి అనే పోలీస్ అధికారిగా పరిచయం చేసుకుని, పోలీస్ అధికారులకు అత్యవసరంగా హాస్పిటల్ ఖర్చుల కోసం డబ్బులు అవసరమయ్యాయని, వెంటనే ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించాలని నమ్మించే వారని,నిందితులు తమ నేరానికి అనుగుణంగా ముందుగానే ఒక పెట్రోల్ బంక్ సిబ్బందిని సంప్రదించి, తమ వాహనం లేదా బోర్ బండి రిపేర్‌కు వచ్చిందని, తమ సర్ డబ్బులు వారి ఫోన్ నంబర్‌కు పంపిస్తారని చెప్పి వారి నంబర్‌ను తీసుకుని,ఆ తర్వాత ఆ నంబర్‌ను మీసేవ నిర్వాహకులకు ఇచ్చి,బాధితుల నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు బదిలీ చేయించేవారని, డబ్బులు బదిలీ అయిన అనంతరం నిందితులు పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి నగదును తీసుకునేవారని తెలిపారు ఇందులో భాగంగా నిందితులు సాయిచంద్, శరత్ కుమార్‌లు చందుర్తి మండలానికి చెందిన చిలుక పెంటయ్యకు ఫోన్ చేసి,తాము చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి ~ూూ× శ్రీనివాస్ రెడ్డిగా మాట్లాడుతున్నామని పరిచయం చేసుకున్నారు. తన బాబు ప్రాణం బాగోలేక హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేర్పించామని, అత్యవసరంగా రూ.70,000 అవసరముందని, డబ్బులు పంపిస్తే హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఇస్తానని పెంటయ్యను నమ్మించారు.నిందితులు చెప్పిన మాటలను నిజమని నమ్మిన పెంటయ్య డబ్బులు పంపేందుకు సిద్ధం కాగా,నిందితులు హైదరాబాద్‌కు చెందిన ఒక పెట్రోల్ బంక్ ఫోన్ నంబర్‌ను అతనికి ఇచ్చారు. ఆ నంబర్‌కు రూ.70,000 ఆన్‌లైన్‌లో పంపించాడు.డబ్బులు పంపిన అనంతరం నిందితులు తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన పెంటయ్య చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చందుర్తి సీఐ రవీందర్, ఎస్ఐ రమేష్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.సాంకేతిక ఆధారాలను ఉపయోగించి నిందితుల అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, నిందితుల నుంచి నేరం ద్వారా సమకూరిన సొమ్ములో భాగంగా రూ.18,000 నగదు, నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు.చాకచక్యంగా వ్యవహరించి నిందుతులను అరెస్ట్ చేసిన సి.ఐ రవీందర్,ఎస్.ఐ రమేష్, ఆర్.ఎస్.ఐ జునైద్, సిబ్బందిఅనిల్, గంగ రెడ్డి, డిఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.




## సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరసనలు కొనసాగుతాయి: యూఎస్పీసీ

(పొనకంటి ఉపేందర్ రావుప్రజా తీర్పు) ఆగస్టు 13

టేకులపల్లి :విద్యారంగం, ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలను పరిష్కరించేంత వరకు నిరసన పోరాటాలు కొనసాగిస్తామని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) నాయకులు తెలిపారు. యూఎస్పీసీ రెండో దశ పోరాట కార్యాచరణలో భాగంగా టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి, తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వ్యక్తిగత, ఆర్థిక సమస్యలు కూడా విద్యారంగ సమస్యలేనని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రతినెల వందలాది మంది ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలల మూసివేత ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యలో అసమానతలను తొలగించి నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఉపాధ్యాయులను బోధనేతర పనులకు దూరంగా ఉంచి తరగతి గది బోధనకు పరిమితం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు, సమాజంలో విశ్వాసం పెంచే చర్యలు చేపట్టాలని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే విధానాలను విరమించుకోవాలని అన్నారు. మూడేళ్లు గడిచినా పీఆర్సీ అమలు చేయకపోవడం, కేంద్రం డీఏ ప్రకటించినప్పటికీ రాష్ట్రంలో ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటం, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగుల ఇతర బకాయిల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు.విద్యారంగం, పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంబంధించిన సుమారు 29 సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో వేలాది మంది ఉపాధ్యాయులతో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి నాయకులు తేజవత్ లక్ష్మణ్, బి.కిషోర్ సింగ్, జి.హరిలాల్, బి.రామరాజు, చందర్ సింగ్, శేషగిరి, రంగారావు సమ్మయ్య, ఎస్ .రవీందర్ ,బి.వెంకటేశ్వర్లు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## వ్యక్తిగత సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత: డీసీపీ ఏ. భాస్కర్

- అత్యాశ,భయాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 13

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ వైపు కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెన్నూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం,నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి వ్యక్తిగత భద్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్‌లో ఫోన్ నంబర్లు,ఆధార్ వివరాలు,బ్యాంకింగ్ సమాచారం,ఉద్యోగ సంబంధిత,సమాచారం, వ్యక్తిగత ఫోటోలు,ఇతర ముఖ్యమైన సమాచారం ఉంటుందని,ఇవి ఇతరుల చేతుల్లోకి వెళితే దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సైబర్ మోసాలకు ప్రధానంగా అత్యాశ, భయం అనే రెండు అంశాలను నేరగాళ్లు,ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. పోలీసుల పేరుతో అరెస్ట్ చేస్తామని,బెదిరించడం, పిల్లలు నేరంలో చిక్కుకున్నారని చెప్పి భయపెట్టడం వంటి పద్ధతులతో మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు.అలాగే లాటరీలు,భారీ లాభాల పేరుతో ఆశ చూపిస్తూ కూడా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం,తెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు,ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని అందించడం ద్వారా సైబర్ నేరగాళ్లకు అవకాశం కల్పించినట్లవుతుందని డీసీపీ సూచించారు. రూ.1,000 పెట్టుబడితో నెలలో రూ.3,000 లాభం వంటి అసాధారణ ఆఫర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్ భద్రత విషయంలో ముందస్తు జాగ్రత్తలే అత్యంత కీలకమని డీసీపీ తెలిపారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించడం ద్వారా నష్టాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు.అయితే 1930కు ఫోన్ చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ,బాధ్యతాయుతంగా సాంకేతికతను వినియోగించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 13



జగిత్యాల జిల్లా వెల్గటూర్,అర్హులైన ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా 80 మంది లబ్ధిదారులకు మంజూరైన 25.56 లక్షల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందజేస్తామని అన్నారు. అనారోగ్య సమయంలో ఆపద్బాంధవుడిగా ముఖ్యమంత్రి సహాయనిధి కుటుంబానికి కొండంత అండగా సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ తహసీల్దార్ శేఖర్, ఎండపల్లి తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘన భట్ల దినేష్,ఏ ఎం సి చైర్మన్ గోల్ల తిరుపతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నాయకులు మెరుగు మురళి గౌడ్, గుండా సందీప్ రెడ్డి, బందేల ఉదయ్,పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## భౌతికకాయాలకు నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందించిన కోరం ఉమా సురేందర్

(పొనకంటిఉపేందర్ రావుప్రజాతీర్పు) ఆగస్టు13

టేకులపల్లి :గురువారం టేకులపల్లి మండలం లచ్చతండా గ్రామానికి చెందిన భూక్యా తార, సింగ్యతండా గ్రామానికి చెందిన నునావత్ కమలీ మృతిచెందిన విషయం తెలుసుకున్న కోరం ఉమా సురేందర్ వారి భౌతికకాయాలకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెండు కుటుంబాలకురూ.5,000/- చొప్పున మొత్తం రూ.10,000/- ఆర్థిక సహాయం అందించి, ఈ కష్ట సమయంలో కుటుంబాలకు అండగా నిలిచారు.మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో దాస్ తండా సర్పంచ్ భూక్యా చందర్ సింగ్, నాయకులు సర్దార్, నవీన్, శేఖర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## 16న ములుగు జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి.. కొత్త పెన్షన్ల పంపిణీతో పాటు నూతన కలెక్టరేట్ ప్రారంభం:మంత్రి సీతక్క

ములుగు జిల్లా (ప్రజా తీర్పు న్యూస్ ప్రతినిధి. వెంకట్ )

ములుగు: ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లాలో పర్యటించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ములుగు జిల్లా లోని మేడారం వేదికగా సీఎం ప్రారంభించనున్నాట్లు మంత్రి సీతక్క తెలిపారు . అదే రోజు 16 వేల కోట్ల తో చేపట్టిన హ్యామ్ రోడ్ల పైలన్, ములుగు జిల్లాలో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ భవనాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు సమాచారం. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లాకు చేరుకుని నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో పాల్గొని, అనంతరం కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు హాజరుకానున్నారు. ములుగు జిల్లాకు నూతన కలెక్టరేట్ అందుబాటులోకి రావడం పరిపాలనా సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు, జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు మరింత సౌకర్యవంతంగా మారనుందని అధికారులు భావిస్తున్నారు.



## ఐఏఎస్ దొడ్డ ఆంజనేయులు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

జమ్మికుంట, ఆగస్టు 13 ప్రజాతీర్పు

ఐఏఎస్ అధికారి దొడ్డ ఆంజనేయులు జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక జమ్మికుంట శివాలయం (బొమ్మలగుడి)లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దొడ్డ ఆంజనేయులు సోదరి, బావ ఇల్లందుల శ్యామల--రమేష్ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు, స్థానిక ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆంజనేయులుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ :కేతిడి వీరారెడ్డి

చెన్నారావుట ఆగస్టు 12(ప్రజా తీర్పు ప్రతినిధి ):

చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన జరుపుల అఖిల- సురేష్ ల నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని ఈ రోజున గృహ ప్రవేశ కార్యక్రమం చేశారు. కాగా చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులు అఖిల మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో తమ సొంత ఇంటి కల సహకారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధావత్ బాలు నాయక్, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ అంబాల రవి, బోడా కిషన్,జరుపుల ప్రవీణ్, మెండే విజేందర్, జక్క వెంకన్న, కొర్ర శివ,జరుపుల శ్రీను తదితరులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 13**

బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ కార్యక్రమం తిప్పాపురం హనుమాన్ టెంపుల్ నుండి బస్ స్టేషన్ మీదుగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుని నరనరాన దేశభక్తి ఇమిడించేలా గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మనమందరం కూడా ప్రతి ఇంటిపై స్థిరంగా జండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో భాగంగా ప్రతాప రామకృష్ణ గారితో కలిసి పలు స్కూలు పిల్లలకు జాతీయ జెండా అందించడం జరిగింది ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితం 80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి జాతీయ భావాన్ని తెలియ చేయాలని అన్నారు కార్యక్రమం ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథి గా లింగంపల్లి శంకర్ గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ కౌన్సిలర్స్ మైలారం శ్రీనివాస్ ముత్యం వంగల శ్రీనివాస్ నాయకులు రేగుల శ్రీకాంత్ మామిండ్ల లక్ష్మీరాజ్యం పిన్నింటి హనుమాన్లు గుడిసె మనోజ్ వాసం మల్లేశం బిల్లా కృష్ణా హరి వివేక్ రెడ్డి కటకం శ్రీనివాస్జవ్వాజి శేఖర్ నేరెళ్ళ సాయి,,కిరణ్ జగన్నాథం శ్రీనివాస్ పొలస రాజేందర్ హరీష్ సాయి కిరణ్ లాలా శేఖర్ పల్లెప లక్ష్మణ్ న్యాత మహేశ్ శివ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ధాన్యం కల్లానికి భూమి ఇవ్వండి.. కలెక్టర్‌కు వినతి

**నిజాంసాగర్, ఆగస్టు 13( ప్రజా తీర్పు):**

నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ గ్రామ రైతుల ధాన్యం ఆరబెట్టేందుకు అవసరమైన భూమిని కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ నర్మల రాజు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 165లో సుమారు 195 ఎకరాల రెవెన్యూ భూమి ఉందని, అటవీ శాఖ అధికారులు అక్కడ మొక్కలు నాటుతున్నారని తెలిపారు.గ్రామంలో సుమారు 750 ఎకరాల సాగు భూమి ఉండటంతో పంటలు చేతికొచ్చిన సమయంలో ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గతంలో తహసీల్దార్, ఆర్డీఓలకు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.రెవెన్యూ, అటవీ శాఖలతో సంయుక్త సర్వే చేయించి రైతులకు ధాన్యం ఆరబెట్టేందుకు అవసరమైన భూమిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

## స్వార్థం ఉంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా

### ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి


**బాన్సువాడ , ఆగస్టు 13, (ప్రజా తీర్పు )**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తన వ్యాఖ్యలతో రాజకీయ వర్గాల్లో చర్చకు తెరలేపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి విషయంలో తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం తన నైజమని, ప్రజల కోసం మాట్లాడటంలో తప్పేముందని ప్రశ్నించారు. గురువారం బాన్సువాడలో మాట్లాడిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి.. సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం వెనుక ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రిని కలిశానని చెప్పారు. తన రాజకీయ జీవితంలో ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు.తాను ప్రజల కోసమే పార్టీ మారానని, డబ్బుల కోసం కాదని పోచారం అన్నారు. తనకు ఎవరూ డబ్బులు ఇవ్వలేదని, తాను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. తనపై ఎలాంటి స్వార్థ ప్రయోజనాల ఆరోపణలు ఉన్నా.. వాటిని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు. “నాకు ఎలాంటి స్వార్థం లేదు. ప్రజల కోసమే నా జీవితం. నా నియోజకవర్గ ప్రజల కోసం ఏదైనా చేస్తా” అని పోచారం పేర్కొన్నారు.తన రాజకీయ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన వారిని ఎప్పటికీ మర్చిపోనని పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పారు. కార్యకర్తలు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే తన నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇస్తూ.. రేవంత్‌రెడ్డి గురించి ఉన్నదే మాట్లాడానని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. తాను చేసిన వ్యాఖ్యలకు రాజకీయ దురుద్దేశాన్ని ఆపాదించడం సరికాదన్నారు.బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశానని పోచారం తెలిపారు. ప్రజలకు అవసరమైన పనులు, నియోజకవర్గ అభివృద్ధి అంశాల్లో అవసరమైన సహకారం పొందడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. తాను ఎవరికీ అమ్ముడుపోయే వ్యక్తిని కాదని మరోసారి స్పష్టం చేసిన పోచారం.. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైతే ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటానని అన్నారు. పోచారం తాజా వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో మరోసారి చర్చకు దారితీశాయి.

## సూర్యాపేటలో నిలిచిపోయిన అంబేద్కర్ జ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తలమల్ల హుస్సేన్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 13**



ఎస్సీ రిజర్వేషన్లు అమలులో రోస్టర్ పాయింట్స్ సవరించాలి ఈరోజు గురువారం సూర్యాపేట జిల్లాకు ఎస్సీ, ఎస్టీ రివ్యూ మీటింగ్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలెక్టర్ కార్యాలయం జరిగిన సమావేశంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, పూర్వ సీనియర్ న్యాయవాదులు తల్లమల్ల హస్సన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాన కేంద్ర భవనిర్మాణం వెంటనే చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలను మరియు ఎస్సీ ఎస్టీ కాలనీలలో సీసీ రోడ్లు, సిసి డ్రైనేజీలు ఏర్పాటు చేయడం కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఎస్సీ రిజర్వేషన్లు అమలులో రోస్టర్ పాయింట్స్ ను సవరించాలని ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోలేద్దు వినయ్, రాష్ట్ర నాయకులు సల్వాది మల్లయ్య, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి దేవయ్య, గాజుల నరసయ్య, కాశమల్లవెంకట నరసయ్య సంఘ నాయకులు పాల్గొన్నారు

# నక్షత్ర దీక్షకు కొత్తకొండ సిద్ధం

- 2004 నుంచి కొనసాగుతున్న నక్షత్ర దీక్ష సంప్రదాయం
- 150 నుంచి 200 మంది భక్తుల మాలధారణకు ఏర్పాట్లు
- 27 రోజులపాటు నక్షత్ర దీక్షలో భక్తులు
- మాలధారణ స్వీకరించనున్న రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి
- మంత్రి తండ్రి పేరుతో నిర్మించిన ధ్యాన మందిరం ప్రారంభం
- నక్షత్ర దీక్షకు భక్తుల ఆహ్వానం- గురు స్వామి రాంబాబు



**భీమదేవరపల్లి, ఆగస్టు 13 ప్రజా తీర్పు :**

మండలం లోని కొత్తకొండ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో నక్షత్ర దీక్షకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. 2004లో ప్రారంభమైన ఈ ప్రత్యేక దీక్షా సంప్రదాయం ఏటా కొనసాగుతోంది. 27 రోజులపాటు నియమ నిష్ఠలతో సాగే దీక్షలో ఈసారి సుమారు 150 నుంచి 200 మంది భక్తులు మాలధారణ చేయనున్నారు. దీక్షా కార్యక్రమాలను ఆలయ ముఖ్య అర్చకుడు, దీక్షల గురుస్వామి మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈసారి రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కూడా నక్షత్ర దీక్ష మాల ధరించినట్లు ముఖ్య అర్చకుడు రాంబాబు తెలిపారు. దీక్ష తీసుకున్న భక్తులు 27 రోజులపాటు స్వామివారి సేవలో పాల్గొంటూ పూజలు, ధ్యానం, భజనలు నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది భక్తులకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా భోజన వితరణ చేపట్టనున్నారు. నక్షత్ర దీక్ష ప్రారంభం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మరో ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పేరుతో నిర్మించిన ధ్యాన మందిరాన్ని అదే రోజు ప్రారంభించనున్నారు. దీక్షలో ఉన్న భక్తులు ప్రశాంతంగా ధ్యానం, చేసుకునేందుకు ఈ మందిరం ఉపయోగపడనుంది. ఆలయ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంచేలా దీనిని నిర్మించినట్లు ఆలయ వర్గాలు



తెలిపాయి. నక్షత్ర దీక్ష మాల తీసుకోవాలనుకునే భక్తులు నేరుగా ఆలయానికి రావచ్చని, అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించామని ముఖ్య అర్చకుడు రాంబాబు తెలిపారు.ఆలయ ఈవో కిషన్‌రావు మాట్లాడుతూ..ధ్యాన మందిరం ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తిచేశామని, నక్షత్ర దీక్షకు వచ్చే భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. “శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి వారి అనుగ్రహంతో నక్షత్ర దీక్ష మాల కార్యక్రమం ప్రారంభమవుతోంది. 2004 సంవత్సరం నుంచి కొనసాగుతున్న ఈ దీక్షకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. నక్షత్ర దీక్ష మాల ధరించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలవడం ఎంతో పవిత్రమైన విషయం. దీక్ష తీసుకునే ప్రతి స్వామి నియమ నిష్ఠలు పాటిస్తూ స్వామివారి



ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నాను. కొత్తకొండ వీరభద్ర స్వామివారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. వీరభద్ర స్వామికి జై... జై వీరభద్ర... జై జై వీరభద్ర!" --- దీక్షల గురుస్వామి, ముఖ్య అర్చకులు, మొగిలిపాలెం రాంబాబు.




## ఉద్యమకారులను కళాకారులను గుర్తించి గౌరవించాలి

- రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా ) ఆగస్టు 13**

గురువారం జరిగిన తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో (ఒఖఖీ)తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు డా” చీమ శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించడం జరిగినది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో ధూమ్ దాం ఆట పాటల తోటి సాంస్కృతిక కార్యక్రమాలు వంట వార్పు చేసిన కళాకారులను ఉద్యమకారులను గుర్తించి 15వ, ఆగస్టు స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఉద్యమకారులను గుర్తించి 33 జిల్లాలలోని అన్ని మండలాల కేంద్రాలలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయం నందు నందు కళాకారులను ఉద్యమకారులను గుర్తించి సత్కరించవలసిందిగా కోరుచున్నాము తెలంగాణ ఉద్యమ కారుల కేకే కమిటీ కాలయాపన చేయకుండా సెప్టెంబర్ 17 లోపుగా అర్హులైన కళాకారులకు ఉద్యమకారులకు25000 పెన్షన్ 250 గజాల ఇంటి స్థలాన్ని సాంస్కృతిక సారథిలో1000 మంది నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము ఈ సమావేశంలో పాల్గొన్న ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ రాజన్న సిరిసిల్ల ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాగల సుధాకర్ మనువాడ దేవయ్య మొదలగు కళాకారులు పాల్గొన్నారు



## డోంగ్లి ప్రధాన రహదారికి మరమ్మతులు

**జుక్కల్, ఆగస్టు 13, (ప్రజా తీర్పు )**

కామారెడ్డి జిల్లా డోంగ్లి గ్రామంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మరమ్మతు పనులు చేపట్టారు. రహదారిపై ఏర్పడిన గుంతల్లో కాంక్రీట్ మిక్సర్ ద్వారా మిశ్రమాన్ని పోసి పూడ్చే పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా డోంగ్లి మండల తహసీల్దార్ రంజిత్ కుమార్ పనులను పరిశీలించి, రహదారి మరమ్మతులు సక్రమంగా చేపట్టేలా సూచనలు చేశారు. ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టడంతో వాహనదారులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది సాయిబాబా, గ్రామ నాయకులు విలాస్ పటేల్, పంచాయతీ కార్యదర్శి సవాయి సింగ్, వార్డు సభ్యుడు రమాకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన బీర్‌పూర్ ఆర్ఐ రాహుల్...

**బీర్‌పూర్ ఆగస్టు13 (ప్రజా తీర్పు )**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రాహుల్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఓ పని నిమిత్తం లంచం డిమాండ్ చేయడంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించినట్లు సమాచారం. ఈ మేరకు వ్యూహాత్మకంగా దాడి చేసిన ఏసీబీ అధికారులు ఆర్ఐని అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అధికారులు బీర్‌పూర్ రెవెన్యూ కార్యాలయంలో తీవ్ర స్థాయిలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు.

# పిల్లలమర్రిలో రూ.36 లక్షల డబుల్ లైన్ బ్రిడ్జి రోడ్డు ప్రారంభం

- ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి
- రూ.5 లక్షల సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 13**

మున్సిపల్ కౌన్సిలర్ కోడి నాగరాజు గారి 11వ వార్డు పిల్లలమర్రి ప్రజల కోసం రూ.36 లక్షల వ్యయంతో ఓడఎంనిధుల ద్వారా నిర్మించనున్న డబుల్ లైన్ బ్రిడ్జ్ రోడ్డును ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది గారు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ గారు ప్రారంభించారు. అదేవిధంగా రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ, పిల్లలమర్రి అభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, జిల్లా



కాంగ్రెస్ కార్యదర్శి ఎడ్ల గంగాభవాని, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, 11వ వార్డు అధ్యక్షుడు చందా సైదులు, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ లాల్, దేవాలయ చైర్మన్ కొండ వెంకన్న, నాయకులు చింత సైదులు, చిలుక ఆనంద్, లంజపెల్లి సురేష్, చేరుకుపల్లి సంజీవ, కృష్ణయ్య, మంగపండ్ల మల్లేష్, బట్టు నాగరాజు, సురారపు సైదులు, రాపర్తి శంకర్, పోకల ఉపేందర్, కిట్టు, ముదిరాజ్ సంఘం నాయకులు తుటిపల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గించడంలో ఉత్తమ ప్రతిభ

- నారాయణ పాఠశాల బృందానికి ఘన సత్కారం

**నర్సంపేట రూరల్, ఆగస్టు 13, ప్రజా తీర్పు ప్రతినిధి:**



హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ప్రముఖ విద్యాసంస్థ నారాయణ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆస్పైర్ సమ్మిట్ 3.0' కార్యక్రమంలో కాజీపేట నారాయణ పాఠశాలప్రధానోపాధ్యాయురాలు తేజావత్ అనితతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల డ్రాపౌట్స్‌ను తగ్గించడం, అడ్మిషన్లను నిలబెట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రమ నారాయణ చేతుల మీదుగా వారికి ఈ సత్కారం అందించారు. ఈ సందర్భంగా రమ నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం, విద్యా రంగంలో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సత్కరించడం, విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడమే ఆస్పైర్ సమ్మిట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోనల్ డీజీఎం జి.ఎం. గోపాలరెడ్డి, రిజ్వాన ఇమ్రాన్, కోఆర్డినేటర్లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, అకడమిక్ డీన్ గణేష్, హఫీజ్, సుగంధి, వి.పి.లు అనూష, మౌనిక, ఏ.ఓ. గుంపుల చేరాలు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్‌నగర్ గ్రామపంచాయతీలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు.. డెంగ్యూ, మలేరియాపై అవగాహన

**( రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండల) ఆగస్టు 13**

తాండూర్ మండలం రాజీవ్‌నగర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వర్షాకాలంలో ప్రబలే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ప్రత్యేక దోమల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కాలువలు, మురుగునీటి ప్రవాహ ప్రాంతాలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలు, దోమల వ్యాప్తి అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మామిడాల లలిత--రాజేశం మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే గ్రామ పంచాయతీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు దోమల నివారణ చర్యలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు గ్రామ పంచాయతీ కృషి చేస్తోందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూ రామాదేవి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే అభివృద్ధి

- శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి యు. ఉమేష్ కుమార్

**హుస్నాబాద్ ఆగస్టు 13 రవీందర్ ప్రజా తీర్పు**



ఉన్నత విద్యతోనే అభివృద్ధి సాధ్యమని శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న కార్యాశాల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ... సాధారణ విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు. విద్యార్థులు కేవలం డిగ్రీ పట్టాలు కలిగి ఉంటే ఉపాధి అవకాశాలను పొందలేరని, విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని, కృత్రిమ మేధను ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశోధనా రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఉన్నత విద్యాభ్యాసం ద్వారా విద్యార్థులు పరిశోధన రంగాలను ఎంచుకోవాలని హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ... కళాశాలలో జరుగుతున్న విద్యార్థి కేంద్రీకృత కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలను అందించడం కోసం ఉచితంగా కంప్యూటర్ విజ్ఞానాన్ని విద్యార్థులతో పాటు హుస్నాబాద్ లోని యువతకు అందిస్తున్నామని తెలిపారు. వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యశాలలో విద్యార్థులు నేర్చుకున్న అంశాల నివేదికను కార్యశాల కన్వీనర్ డా. వి. చంద్రమౌళి వివరించారు. కళాశాలలో ఉన్న విద్యార్థులతో పాటు ఇతర కళాశాల విద్యార్థులు కూడా మూడు రోజులపాటు ట్యాలీ ద్వారా పన్నుల నమోదు, ఆదాయ వివరాల నమోదు మొదలగు అంశాల పైన శిక్షణ పొందినట్లు తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఉపకులపతిని మరియు రిసోర్స్ పర్సన్స్ ను ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పుష్పగుచ్చాలు, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆపదలో ధైర్యసాహసాలు.. బాలిక ప్రాణాలు కాపాడిన యువకులకు సన్మానం

**మంథని, ఆగస్టు-13 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని బొక్కలవాగులో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతున్న బాలికను ప్రాణాలకు తెగించి రక్షించిన బోయినిపేటకు చెందిన అంకం శేఖర్, ఆకుల అరవింద్‌లను గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ అభినందించి సన్మానించారు. మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలవాగు వద్ద బోయినిపేటకు చెందిన పర్వవేన రాజు తన కుమార్తె అలేఖ్యతో కలిసి గొర్రెల మందను వాగు దాటిస్తుండగా ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో జారిపడ్డాడు. తండ్రిని కాపాడేందుకు ప్రయత్నించిన అలేఖ్య కూడా నీటిలో మునిగిపోతూ కేకలు వేయడంతో అటుగా వెళ్తున్న అంకం శేఖర్ వెంటనే నీటిలోకి దిగి బాలికను సురక్షితంగా బయటకు తీసుకొచ్చాడు. అప్పటికే స్పృహ కోల్పోయిన అలేఖ్యకు శేఖర్, అరవింద్ కలిసి ప్రథమ చికిత్స అందించి స్పృహలోకి తీసుకువచ్చారు. అనంతరం ఆమె తండ్రి కూడా నీటిలో మునిగిపోయినట్లు తెలియడంతో ఇద్దరూ వాగులోకి దిగి రాజును బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రాజు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలిక ప్రాణాలను కాపాడటంతో పాటు ఆమె తండ్రిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలను ఏసిపి ఎం.రమేష్ అభినందించారు. మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ సాగర్ సమక్షంలో శేఖర్, అరవింద్‌లను శాలువాలతో సత్కరించారు. ఆపద సమయంలో సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాలను కాపాడిన వారి ధైర్యసాహసాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని ఏసీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో బోయిన్ పేట 6వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ ఏకపక్ష తీర్మానాలు

- జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు...
- గ్రామ పంచాయతీ తీర్మానాలపై సంతకాలు పెట్టాలని ఉప సర్పంచుపై ఒత్తిడి,దాడికి యత్నం...

**హుస్నాబాద్ ఆగస్ట్ 13 రవీందర్ ప్రజా తీర్పు**

గ్రామ సర్పంచ్ అట్ల శ్రీనివాస్ గ్రామపంచాయతీ తీర్మానాలను ఏకపక్షంగా తీసుకోవడమే కాకుండా తీర్మానాలపై సంతకాలు చేయాలని తనను ఒత్తిడికి గురి చేస్తూ సర్పంచ్ అట్ల శ్రీనివాస్ తన అనుచరులతో దాడికి యత్నించాడని పెద్ద సముద్రాల ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య తెలిపారు.సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పెద్ద సముద్రాల గ్రామ పంచాయతీలో సర్పంచ్ అట్ల శ్రీనివాస్ ఆగడాలు ఏకపక్ష తీర్మానాలు నిర్ణయాలు గ్రామ అభివృద్ధికి కుంటుపడేలా చేస్తున్నాయని తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య ఈ విషయంపై ఫిర్యాదు చేశారు.సర్పంచ్ గ్రామంలో అభివృద్ధి పనులను పక్కనపెట్టి తన ఆర్థిక లబ్ధి కోసం సొంత నిర్ణయాలు చేస్తూ తీర్మానాలు చేస్తూ వాటిపై ఉప సర్పంచ్ సంతకాలు చేయాలని ఒత్తిడికి గురి చేస్తున్నాడన్నారు.ఈ ఈ చర్యలపై జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేసి గ్రామ సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.గ్రామసభలలో ప్రజలకు బాధ్యతగా సమాధానాలు చెప్పకుండా ప్రజా సమస్యలు వినకుండా సొంత నిర్ణయాలతో గ్రామసభలను వాయిదాలు వేస్తున్నారని అన్నారు.ఈ నెల 3,11 వ తారీకులలో జరగాల్సిన గ్రామ సాధికారత గ్రామ సభలను వాయిదా వేశాడన్నారు.ప్రజా సమస్యలు వినకుండా గ్రామపంచాయతీ ఆవరణలో తన అనుచరులతో తనపై దాడికి ప్రేరేపించి బెదిరించాడని వాపోయారు.దీనిపై జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## మంత్రి తుమ్మల అరుదైన రికార్డు రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘట్టం

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు 21సార్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జండా ఆవిష్కరణ
- నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం
- 4 ప్రభుత్వాల సాక్షిగా ఒకే గౌరవం
- ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్ ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 13**



భద్రాది కొత్తగూడెం :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో అరుదైన రికార్డు ఒకటి ఇప్పుడు తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరిట లిఖితం కానుంది. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన అరుదైన రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో దేశంలో రాజకీయాల్లో పార్టీలు మారతాయి... ప్రభుత్వాలు మారతాయి... కానీ ఒక నేత పట్ల ప్రజావిశ్వాసం మాత్రం చెక్కుచెదరలేదు! తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విషయంలో ఇది అక్షర సత్యం. ఈ నేపథ్యంలోనే స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణ చేసే గౌరవం వరుసగా ఆయనకే దక్కుతూ వస్తోంది. ఇప్పటికే 20సార్లు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న తుమ్మల, ఈనెల 15న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 21వసారి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఇదొక సరికొత్త ఘట్టంగా నిలవనుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేయడం ప్రతి నేతకూ లభించే గౌరవం. అలాంటి అరుదైన అవకాశం తుమ్మలకు ఏకంగా 20 సార్లు దక్కడం, ఈనెల 15న 21వ సారి దక్కనుండటం విశేషం.

### నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలు

1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తుమ్మల నాగేశ్వరరావు, ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలోనే మంత్రి పదవి చేపట్టారు. అప్పటి నుంచి దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయన, ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల్లో మంత్రిగా వ్యవహరించారు. మైనర్ ఇరిగేషన్, రోడ్లు-భవనాలు, ప్రొహిబిషన్-ఎక్సైజ్, మేజర్-మైనర్ ఇరిగేషన్ వంటి కీలక శాఖలను నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

### ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా...

రాజకీయ ప్రస్థానంలో తుమ్మల ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా గెలుపొందారు. ఈ సుదీర్ఘ ప్రజాజీవితంలో మంత్రిగా ఉన్న దాదాపు ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ చేసిన ఘనత ఆయనది. వేర్వేరు రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వాల మార్పుల మధ్య కూడా ఈ గౌరవం వరుసగా దక్కడం ఆయన సుదీర్ఘ ప్రజాజీవితానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### 20 సార్లు జెండా ఆవిష్కరణ.. ఇప్పుడు 21వ సారి

1985 నుంచి 1989 వరకు ఐదుసార్లు, 1995 నుంచి 2003 వరకు తొమ్మిదిసార్లు, 2015 నుంచి 2018 వరకు నాలుగుసార్లు, 2024, 2025 సంవత్సరాల్లో ఒక్కోసారి చొప్పున ఇప్పటివరకు 20 సార్లు తుమ్మల నాగేశ్వరరావు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో 2026 ఆగస్టు 15న 21వసారి ఈ గౌరవం దక్కడం రాజకీయ వర్గాల్లో విశేష చర్చకు దారితీసింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 15న త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయనకు, తన సొంత ప్రాంతానికి ఆనుకుని ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ బాధ్యత దక్కడం విశేషంగా చెప్పుకోవచ్చు.

### రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం...

పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధిగా తన స్థానాన్ని పదిలంగా నిలుపుకుంటూ వస్తున్న తుమ్మల నాగేశ్వరరావు రికార్డు, ఉమ్మడి రాష్ట్ర రాజకీయ చరిత్రలో అరుదైనదిగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. నలుగురు ముఖ్యమంత్రుల పాలనా కాలాల్లో ప్రభుత్వం తరఫున జాతీయ పతాకావిష్కరణ చేసిన అనుభవం చాలా తక్కువ మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. ఈ కోణంలో చూస్తే, తుమ్మల నాగేశ్వరరావుది నిరాటంకమైన, స్థిరమైన రాజకీయ జీవితానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### ఇప్పటివరకు తుమ్మల జాతీయ పతాకావిష్కరణ చేసిన సంవత్సరాలు

1985, 1986, 1987, 1988, 1989, 1995, 1996, 1997, 1998, 1999, 2000, 2001, 2002, 2003, 2015, 2016, 2017, 2018, 2024, 2025.

## మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఐలి ప్రసాద్‌కు మరోసారి అవకాశం

- పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించిన అధిష్టానం

**మంథని, ఆగస్టు-13 (ప్రజాతీర్పు)**



మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఐలి ప్రసాద్ రెండోసారి ఎన్నికయ్యారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఆయనకు మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమాలను ముందుండి నిర్వహిస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి ఐలి ప్రసాద్ కృషి చేశారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పార్టీ కోసం ఆయన చేసిన కృషిని, ప్రస్తుతం పార్టీ బలోపేతానికి అందిస్తున్న సేవలను అధిష్టానం గుర్తించి మరోసారి అవకాశం కల్పించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఐలి ప్రసాద్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరోసారి నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు చెప్పారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మంథని మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఐలి ప్రసాద్‌కు రెండోసారి మండల అధ్యక్ష బాధ్యతలు దక్కడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# రైతులు బయోచార్ ను వాడి భూమికి పూర్వ వైభవం తేవాలి

**హుస్నాబాద్ ఆగస్టు 13 రవీందర్ ప్రజా తీర్పు**



ప్రతి ఒక్క రైతు బయోచార్ ను వాడి, భూమికి పూర్వ వైభవం తేవాలని మెల్లో కార్బన్ క్లైమ్ ఆగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో, డైరెక్టర్ భార్గవి ముండాటి, వ్యవసాయ శాస్త్రవేత్త సిహెచ్. పల్లవి రైతులకు సూచించారు. గురువారం అక్కనపేట, రామవరం గ్రామాలలో ఎన్ ఐ - ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో మార్కెట్ మరియు ఫైనాన్స్ పై వర్క్‌షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెల్లో కార్బన్ క్లైమ్‌ఆగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో, డైరెక్టర్ భార్గవి ముండాటి,వ్యవసాయ శాస్త్రవేత్త పల్లవి ముఖ్య అతిథులుగా హాజరుకాగా మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా, వ్యవసాయ విస్తరణ అధికారి సబీహా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...పంట వ్యర్థాల నిర్వహణ మరియు బయోచార్ ఉత్పత్తికి సంబంధించి రాంప్ కార్యక్రమం కింద ఉన్న వ్యాపార అవకాశాలను వివరించడానికి ఈ కార్యక్రమం నిర్వహించబడిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి రైతులు, మహిళా స్వయం సహాయక బృందాలు, విద్యార్థులు మరియు చిన్న వ్యాపార యజమానులు 80 మందికి పైగా హాజరయ్యారు. పంట వ్యర్థాల నిర్వహణ ఎందుకు ముఖ్యమో వ్యవసాయ అధికారి వివరించారు. పంట కోత తర్వాత వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను స్పష్టంగా వివరించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడానికి, నేల సారవంతం చేసేదిగా బయోచార్‌ను ఉపయోగించమని రైతులకు ప్రోత్సహించారు. వ్యవసాయ శాస్త్రవేత్త సి.హెచ్. పల్లవి బయోచార్ ప్రయోజనాల గురించి వివరించారు. బయోచార్ నీటిని, పోషకాలను నిలుపుకుంటుందని ఆమె అన్నారు. ఇది పంటలలో పోషకాల లభ్యతను పెంచి, దిగుబడిని, విలువను పెంచడంలో సహాయపడు తుందన్నారు. ప్రతి ఒక్క రైతు తమకు ఉన్న భూమిలో బయోచార్ ను వాడి తమ భూమికి పూర్వవైభవం తేవాలని చెప్పారు. బయోచార్ ఉత్పత్తిలో తన ప్రయాణాన్ని వివరించారు. బయోచార్ యొక్క మార్కెట్ అవకాశాలు, వినియోగ సందర్భాలు మరియు ప్రతి గ్రామంలో బయోచార్ హబ్‌లను ఏర్పాటు చేయడం ఎందుకు సాధికారికమో తెలియజేశారు. రాంప్ కింద ఆర్థిక పథకాలపై శిక్షణ నిర్వహించి, పి ఎం ఈ జి పి పథకం గురించి మరియు బయోచార్ తయారీ ప్లాంట్ కోసం రుణం ఎలా పొందవచ్చో స్పష్టంగా వివరించారు. అదనపు శిక్షణ మరియు మార్కెట్ యాక్సెస్‌కు ఎమ్మెస్ ఎం ఇ లు మరింతగా ఎలా మద్దతు ఇస్తాయో వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా గ్రూపులకు సంబంధించిన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020